


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 12-05-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 234 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### హామీలు నెరవేర్చే వరకూ

## ధర్మపోరాటం కొనసాగిస్తా

- యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం
- ఇన్నోవేషన్ వ్యాలీకి కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ
- కేంద్రం సహకరించకుంటే మనమేం చేస్తాం?
- వైకాపా లాలూచీ రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారు
- అలిపిరి ఘటనపై చంద్రబాబు ఆగ్రహం



అమరావతి: ఇన్నోవేషన్ వ్యాలీకి కేరాఫ్ అడ్రస్‌గా ఏపీని మార్చేందుకు కృషిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. శుక్రవారం ప్రారంభమైన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నా మని అన్నారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నామని చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర విభజన జరిగిన మూడు నెలల్లోనే విద్యుత్ కొరత సమస్యను అధిగమించామన్నారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రకటించిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన గర్వంగా చెప్పారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

***బీజేపీకి అనుకూలంగా వైసీపీ ప్రచారం:***
చంద్రబాబు

బీజేపీకి అనుకూలంగా వైసీపీ ప్రచారం చేసిందని, బీజేపీని ప్రతిపక్ష నేత జగన్ విమర్శించరని, వైసీపీని బీజేపీ విమర్శించదని దుయ్యబట్టారు. లాలూచీ పార్టీలతో పోరాటం ఆషామాషీ కాదని, బెంగళూరులో ఎన్జీవోలను అడ్డుకున్నది వైసీపీ వాళ్లేనని ఆరోపించారు. లాలూచీ రాజకీయాలను, కపటనాటకాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

గతంలో నేను పాదయాత్ర చేస్తే దారంతా సమస్యల మయం. ప్రస్తుతం జగన్ యాత్ర చేస్తుంటే సమస్యలు చెప్పేవారే లేరు. ప్రాణాలు కూడా లెక్కచేయని కార్యకర్తలు టిడిపి సొంతం. ప్రవర్తన, కలుపుగోలుతనమే నేతల గెలుపును నిర్ధారిస్తాయి. ప్రభుత్వంపై ప్రజల్లో 73% సంతృప్తి.. ఓట్లుగా తరువాయి 2లో



### పాపికొండల యాత్ర

## పడవలో మంటలు..

ప్రాణనష్టం లేదు .. పలువురికి గాయాలు



దేవీపట్నం : పాపికొండలు యాత్రకు వెళ్లిన ఓ పడవలో మంటలు చెలరేగాయి. తూర్పుగోదావరి జిల్లా దేవీపట్నం మండలం వీరవరపులంక వద్ద శుక్రవారం ఉదయం పడవలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. పోశమ్మగుడి నుంచి బయల్దేరిన 10 నిమిషాలకే ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో పడవలో 120 మంది ప్రయాణికులు తరువాయి 2లో

## సీఎం ఆదేశాలతోనే దాడి జరిగిందా?

### విశాఖ బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్నం: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాపై దాడిని ఖండిస్తున్నామని ఆ పార్టీ నేత విష్ణుకుమార్‌రాజు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు కావాలనే దాడి చేశారా? లేక సీఎం ఆదేశాల మేరకు దాడి చేశారో తేలాల్సి ఉందని ఆయన అన్నారు. అమిత్‌షాకు భద్రత కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. దీనికి బాధ్యులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని విష్ణుకుమార్‌రాజు డిమాండ్ చేశారు. టిడిపి కార్యకర్తలు గూండాల్లా వ్యవహరించారని, వారిని జైల్లో పెట్టాలని అన్నారు. టిడిపి కార్యకర్తలు ఏపీ ప్రజల పరువు తీశారన్నారు. 2019 ఎన్నికల్లో టిడిపి గెలవదని విష్ణుకుమార్‌రాజు జోస్యం చెప్పారు.

### నేపాల్-భారత్ సంబంధాల పటిష్టానికి

## రామాయణ్ సర్క్యూట్ ప్రారంభం..

- మీరు లేనిదే భారత చరిత్ర అసంపూర్ణం
- జనక్‌పూర్- అయోధ్యల మధ్య బస్సు సర్వీసు ప్రారంభిస్తున్న మోదీ



నేపాల్ : కర్ణాటక ఎన్నికల ప్రచారం ముగియగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నిమిత్తం నేపాల్ వెళ్లారు. రెండు రోజుల నేపాల్ పర్యటనలో ఆయన అక్కడి మూడు హిందూ తీర్థాలయాలను సందర్శించనున్నారు. కాగా భారత ప్రధాని హోదాలో మోదీ నేపాల్ పర్యటనకు వెళ్లడం ఇది మూడోసారి.

***రామాయణ్ సర్క్యూట్ ప్రారంభం..***

నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీతో కలిసి మోదీ జెండా ఊపి నేపాల్- తరువాయి 2లో

## క్లీన్ గంగా ఫండ్‌కు నెల జీతాన్ని విరాళంగా ఇవ్వండి!

**వివిధ ఎన్జీవోల నుంచి, వ్యక్తిగత సహాయాన్ని స్వాగతిస్తున్నా**
**విరాళంగా ఇచ్చే నగదుకు పన్ను మినహాయింపు**
**సహాయనిధి కోసం రాష్ట్రపతిని కోరిన గడ్కరీ**

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నమామీ గంగె కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన క్లీన్ గంగా ఫండ్‌కు వారి వారి నెల జీతాన్ని విరాళంగా ఇవ్వాల్సిందిగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్రమోదీకి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. కాలుష్యంతో కూరుకుపోయిన గంగానదీ ప్రక్షాళన కోసం చేపట్టిన కార్యక్రమంలో భాగస్వామ్యులను చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా గడ్కరీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... గంగా నదీ ప్రక్షాళనకై చేపట్టిన నమామీ గంగా కార్యక్రమానికి తరువాయి 2లో

## అమిత్‌షాకు తిరుపతిలో నిరసనల సెగ

- గో బ్యాక్ అంటూ నినాదాలు..
- కాన్వాయ్‌పై రాళ్ల దాడి
- పోలీసుల అదుపులో నిందితుడు



తిరుమల : భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్‌షా తిరుమల పర్యటన నేపథ్యంలో నిరసనకారులు ప్రత్యేక హోదా కోరుతూ ఆందోళనకు దిగారు. అలిపిరి వద్ద నిరసనకు దిగి.. అమిత్ షా గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఏపీకి ప్రత్యేక తరువాయి 2లో

## చిదంబరం కుటుంబానికి బిగ్ షాక్..!

చెన్నై: కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కుటుంబానికి ఆదాయం పన్ను శాఖ షాక్ ఇచ్చింది. చిదంబరం, ఆయన భార్య నళిని, కుమారుడు కార్తీ, కోడలు శ్రీనిధిపై 'నల్లధనం చట్టం' కింద శుక్రవారంనాడు నాలుగు ఛార్జిషీట్లను ఐటీ శాఖ దాఖలు చేసింది. విదేశీ ఆస్తులు వెల్లడించలేదన్న కారణంగా వీరిపై చార్జిషీట్లు నమోదు చేసింది.

నల్లధనం (వెల్లడించని విదేశీ ఆదాయం, ఆస్తులు) మరియు ఇంపొజిషన్ ఆఫ్ టాక్స్ యాక్ట్-2015లోని సెక్షన్ 50 కింద చెన్నైలోని ప్రత్యేక కోర్టు ముందు ఆదాయం పన్ను శాఖ ఈ ఛార్జిషీట్లు ఫైల్ చేసింది. యూకేలోని కేంబ్రిడ్జిలో రూ.5.37 కోట్ల స్థిరాస్తులు, అదే దేశంలో రూ.80 లక్షల ఆస్తులు, అమెరికాలో మరో రూ.3.28 కోట్ల ఆస్తులను అటు పాక్షికంగా కానీ, ఇటు పూర్తిగా కానీ వెల్లడించలేదని నళిని చిదంబరం, కార్తీ, శ్రీనిధిలపై ఆ చార్జిషీట్లలో ఐటీ తరువాయి 2లో

## ముగిసిన ఇరు రాష్ట్రాల సీఎస్‌ల భేటీ

### బేగంపేటలోని మెట్రో రైల్ భవన్‌లో సమావేశం



హైదరాబాద్: విభజన అంశాలపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సమావేశం ముగిసింది. హైదరాబాద్ బేగంపేటలోని మెట్రో రైల్ భవన్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ సీఎస్ ఎస్‌కే జోషి, ఆంధ్రప్రదేశ్ సీఎస్ దినేష్‌కుమార్ పాల్గొన్నారు. సచివాలయం, హైదరాబాద్‌లోని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు అప్పగించాలని తెలంగాణ అధికారులు కోరగా.. తమ ప్రభుత్వం విధాన పరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఏపీ అధికారులు వెల్లడించారు.

***సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు***

ఇరు రాష్ట్రాల విభజన వ్యవహారాలు చూస్తున్న రామకృష్ణారావు, ప్రేమ్‌చంద్రారెడ్డి తరచూ సమావేశం కావాలి.

ఆయా శాఖల అధికారులతో ఇరువురూ సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలి.

దిల్లీలోని ఏపీ భవన్ విభజన కమిటీ సమావేశమయ్యేలా చూడాలి.

డీఎస్పీల విషయంలో హైకోర్టు అనుమతితో తాత్కాలిక కేటాయింపులు చేసుకోవాలి. సబ్జెక్టులతో సంబంధం లేకుండా ఉపాధ్యాయుల పరస్పర బదిలీలను పరిశీలించాలని సమావేశంలో ఇరు రాష్ట్రాల అధికారులు నిర్ణయించారు.

## వేతనాల పెంపు కోరుతూ 30, 31న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్: బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఈ నెలాఖరున రెండు రోజులపాటు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి.

ఈ నెల 30, 31న సమ్మె చేయనున్నట్లు ప్రకటించారు. ఉద్యోగుల సమ్మెతో బ్యాంకు సేవలు రెండ్రోజులపాటు నిలిచిపోనున్నాయి. వేతనాల పెంపుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు పిలుపునిచ్చినట్లు బ్యాంకు ఉద్యోగ సంఘాలు పేర్కొన్నాయి.






# మదర్స్ డే సందర్భంగా...







ఆమె తల్లిని కావాలని ఎందరి దేవుళ్ళకు మొక్కిందో! అమ్మతనం కోసం ఎన్ని పూజలు చేసిందో!! ఆమె తపనని, కోర్కెని ఏ దేముడు ఆలకించాడో తెలియదు కానీ, ఆమె గర్భం దాల్చింది. కన్నపేగు కడుపులో కాలితో తన్నుతుంటే ఆమెకు కసిపెరగలేదు. కోపం రాలేదు. కళ్ళంట ఆనందం తొంగిచూసింది. కాలు కదిపితే.. కడుపులో బిడ్డ ఎక్కడ కమిలిపోతాడోనని ఎంత సుకుమారంగా నడిచిందో! అలా నవ మాసాలు మోసింది. పండంటి బిడ్డనే కన్నది. లాలించింది. బుజ్జగించింది. జోల పాడింది. జో కొట్టింది. తాను తినడానికి ఏమీ మిగల్చుకోకపోయినా, బిడ్డ ఆకలి కోసం నానా అగచాట్లు పడ్డాది. చదివించింది. పెళ్ళి చేసింది. ఆమె వయస్సు పెరుగుతున్నాదన్న విషయం మర్చింది. వృద్ధాప్యం మీద పడ్డాక, ఎక్కడ ఉందో తెలుసుకుంది. తన కన్నబిడ్డ అమ్మతనాన్నిమర్చి, ఆనాథాశ్రమానికి పంపించినప్పుడు కూడా " బాబూ! జాగ్రత్త... ఈ లోకంలో నీవు ఒంటరివాడివని మర్చిపోక" అని చెప్పి వాడి నుంచి శెలవు తీసుకుంది. ఆ పిల్లలకు బాల్యంలో శిక్షణ.. యవ్వనంలో క్రమశిక్షణ.. అమ్మతనం చేదుగుంటుందని ఎలా తెలుస్తుందని ఆవేదన చెందింది. అయినా ఆమె అనాథా! ఆమె అనాథ అయితే ఈ దేశం అనాథా! ఆమె దరిద్ర అయితే ఈ దేశం దరిద్రమా!!

# రైతు ఉత్పత్తుల అభివృద్ధికి కర్యచరణ ప్రణాళిక

విజయనగరం : రైతు ఉత్పత్తుల అభివృద్ధికి సమగ్ర కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ 2 కె.సుబ్బారావు అన్నారు. శుక్రవారం డిఆర్‌డిఎ సమావేశ మందిరంంలో వ్యవసాయానుబంధ శాఖల అధికారులు, రైతుఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉద్యాన వనపంటలపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతుల ఆదాయం పెరిగేలా వ్యవసాయానుబంధరంగాల శాఖలు కృషి చేయాలని స్పష్టం చేసారు. జిల్లాలో 10 వేల ఎకరాల్లో ఉద్యాన వన తోటలు పెంపకానికి లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ఉపాధిహామీ పథకంలో 5వేల ఎకరాల్లో ఉద్యాన వన తోటలు పెంపకానికి ఎస్టిమేట్లు జనరేట్ చేయడం జరిగిందని మరో 5వేల ఎకరాల్లో ఉద్యానవన తోటలు పెంపకానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. జూన్ నాటికి గుంతలు తీసే పనులు పూర్తిచేసి వర్షాకాలంలో మొక్కలు నాటే పనులు చేపట్టాలన్నారు. ఉద్యానవనశాఖ ఉపసంచాలకులు పి.ఎన్.వి.లక్ష్మినారాయణ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. మామిడి , జీడిమామిడి తోటల పునరుద్దరణకు కృషి చేస్తున్నామన్నారు. ఎకరా మామిడి తోట పెంపకానికి రూ.96వేలు, జీడిమామిడి రూ.86 వేలు రాయితీ అందిస్తున్నామన్నారు. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులను ఉపాధిహామీ పథకంలోను, ఐదు ఎకరాల పైబడి భూమి కలిగిన రైతులకు ఉద్యానవనశాఖ ద్వారా ప్రోత్సహిస్తున్నామన్నారు.జామ, బొప్పాయి, పూలతోటలు, పండ్లతోటల విస్తీర్ణం పెంచడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలో అత్యధికంగా మామిడి తోటలు ఉన్నాయన్నారు. బహిరంగ మార్కెట్‌లో అత్యధిక గిరాకి ఉన్న సువర్ణరేఖ, బంగినబిల్లి తోటలు పెంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గ్రామాల్లో వ్యవసాయనుబంధరంగ శాఖ, నీటిపారుదల ,రెవెన్యూ శాఖ సమన్వయంతో రైతుకోసం గ్రామసభలను నిర్వహించి రైతు అవసరాలను గుర్తించడం జరుగుతోందన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు బి. రాజగోపాలరావు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పదకంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. పంట సంజివిని, నాడెప్, ఊరూర పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటు, ఊరూర ఉద్యాన వనతోటలు పథకాలను సద్వనియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న, సన్నకారురైతులు ఎన్టీ ఆర్ జలసిరి పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఎన్టీ ఆర్ జలసిరి పథకంలో జిల్లలో 9 వేల బోర్లు నిర్మించామని చెప్పారు.

శ్మశాన వాటికలు, క్రీడామైదానాలు, అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈసమావేశంలో డిపి ఎం. డా. రాధాకృష్ణ, ఆత్మా పిడి ఆశాదేవి, పశు సంవర్ధకశాఖ డిడి బాలజీ ,పశుసంవర్ధకశాఖ అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల డైరెక్టర్లు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాదయాత్రకు సంఘీభావంగా వైఎస్సార్ కాంగ్రెస్ సంకల్పయాత్ర

విజయనగరం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తిచేసుకోబోతున్న సందర్భంగా సోమవారం ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి పట్టణంలో పాదయాత్ర చేపట్టనున్నారు. శుక్రవారం కోలగట్ల నివాసంలో ఏర్పాటు చేసినప విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, నడిపేన శ్రీను, తవిట్‌రాజు, బోడసింగి ఈశ్వరరావులు మాట్లాడారు. ఈనెల 14న చేపట్టబోయే పాదయాత్రకు వైఎస్సాఆర్‌సిపి కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరారు. ఈ సమావేశంలో రెడ్డి గురుమూర్తి, సత్తరపు శంకరరావు, బాలబ్రహ్మారెడ్డి, చనగల శ్రీను, పిల్ల వేణు, పొట్నూరు కేశవ, నెలపర్తి రాజకుమార్, బండారు ఆనంద్, కె.ఎల్.పురం పండు, బియ్యాలాపేట సత్తిరాజు, రెడ్డి ఆదినారాయణ, కనపాక లక్ష్మణరావు, వేముల ప్రసాద్, ముడిదాం పండు, రామారావు, జంబో, పవన్‌కుమార్, మొయిద ఆదిబాబు, తెడ్ల ప్రసాద్, కిలాడి రాంబాబు, మహేష్, జామి గురునాథ్, బూర సంతోష్, కృష్ణ, సంపత్, హిమదర్, ఇప్పిలి శ్రీను, రవిచంద్ర, ఈసరపు శ్రీనివాసరావు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రస్థాయి ఈతపోటీలకు ఎంపికలు

విజయనగరం : రాష్ట్రస్థాయి ఈతపోటీలకు ఈనెల 12న ఎంపిక చేస్తామని స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి.ఆదిలింగం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కంటోన్మెంట్ డీఎస్ఏ ఈత కొలనులో శనివారం ఉదయం 8 గంటల నుంచి ఎంపిక పోటీలు సాగుతాయన్నారు. 9 ఏళ్లు పైబడి 17 ఏళ్లు లోపు ఆసక్తిగల క్రీడాకారులు, క్రీడాకారిణిలు ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులను ఈనెల 27, 28 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని చెప్పారు. వివరాలకు సెల్.9490497117 నెంబరును సంప్రదించాలన్నారు.

### బాడ్మింటన్ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి

**విజయనగరం ఆర్మ్‌డ్ రిజర్వు డిఎస్పీ ఎ. హనుమంతు**



విజయనగరం : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న శార్వాణి పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో బాడ్మింటన్ వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని ఈ నెల 31 వరకు నిర్వహిస్తున్నట్లుగా ఆర్మ్‌డ్ రిజర్వు డిఎస్పీ ఎ. హనుమంతు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో బాడ్మింటన్ క్రీడ పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు కేవలం చదువుల మీదే శ్రద్ధ పెట్టడం కాకుండా క్రీడల పట్ల కూడా ఆసక్తి కనబర్చాలన్నారు. క్రీడలు వలన ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పొందడంతో పాటు మానసిక ధృడత్వంను పొందవచ్చునన్నారు. జాతీయ క్రీడాకారుడు జమ్ము త్రినాధ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ నెల 31 వరకు బాడ్మింటన్ క్రీడలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన ప్రతీ విద్యార్థి వేసవి శెలవుల్లో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రతీ రోజు ఉదయం 05.45 గంటల నుండి 8 గంటల వరకు కంటోన్మెంటులోగల శార్వాణీ పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో నిర్వహించనున్నట్లుగా ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ పేర్లను ఫోను నంబర్లు 9963623717, 7396185433లకు ముందుగా తెలిపి, నమోదు చేసుకోవాలని ఆర్మ్‌డ్ రిజర్వు డిఎస్పీ ఎ. హనుమంతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ఆర్ఐ శ్రీహరిరావు, కరస్పాండెంట్ కన్నారావు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాలపై నియత్రణ చర్యలు...

**డిఎం.అండ్ హెచ్.ఓ వెంకటరావు**

విజయనగరం: మాతా శిశు సంరక్షణలో భాగంగా గర్భిణి కాలం నుంచి బిడ్డ ప్రవేశించేవరకుఉ ప్రభుత్వ ఆసుపత్రిలో పేరు నమోదు చేసుకున్న ఆ గర్భిణీలకు నాలుగు సార్లు పరీక్షలు నిర్వహిస్తామి, 12 వారాలలో వారు పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి వి.వెంకటరావు తెలిపారు. శు క్రవారం విజయభాను విలేకరితో ఆయన కార్యాలయంలో మాట్లాడారు. గర్భిణీలు ప్రమాదకర సూచికలో లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుని అవసరమైన పౌష్టికాహారం, రక్తహీనత లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎం.ఎం.ఆర్, సిఎంఆర్ అనే భాషలో పిలిచే దీని ద్వారా మూడు నెలలకు ఒకసారి ఆల్ట్రాసౌండ్ స్కానింగులు చేసి, అవసరమైన మందుల ద్వారా వారి క్షేమసమాచారాలు తెలుసుకుంటామన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం క్రింద మొదటి కాన్పుకు మూడు దశల్లో ఆర్థిక సాయం అందిస్తామన్నారు. 150 రోజులకు వెయి రూపాయలు, 180 రోజుల తర్వాత వేయి రూపాయలు, కాన్పు తర్వాత 2 వేల రూపాయలు వారికి అందుతాయని చెప్పారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం ద్వారా ప్రతినెల 9వ తేదీన తనిఖీ లుంటాయని, గర్భిణీలు నాలుగవ నెల, 9వ నెల లోపు ఈ తనిఖీలు చేయించుకోవాలన్నారు. జననీ సురక్షిత యోజనలో ప్రభుత్వ కాన్పుకు వేయి రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. పిల్లలు 2.5 కిలోలకంటే తక్కువ బరువు వుంటే వారికి పౌష్టికాహారం ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్ ద్వారా ఇది అందుతుందని అన్నారు. ఇదిలావుండగా జిల్లాలో మాతా శిశు మరణాలు చాలా మేరకు తగ్గాయని పార్వతీపురం, విజయనగరంలో 2016-17లో 25 మంది వుంటే ఈ ఆర్థిక సంవత్సరంలో 19 మంది వున్నారని తెలిపారు.

అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడుపోసుకుంటే చాలా మేరకు ఈ మరణాల సంఖ్య వుండదని..అవసరం ఉన్నా, లేకున్నా స్కానింగులు, శస్త్ర చికిత్సలు లేకుండా సునాయసంగా పురుడు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

విజయనగరం: జిల్లాలో భూసమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు సాధ్యమైనంత త్వరగా సమీక్ష నిర్వహిస్తానని జిల్లా జాయింట్ కలక్టర్ వి.రమణారెడ్డి అన్నారు. శుక్రవారం పదవీబాధ్యతలు తీసుకున్న అనంతరం తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. తాను సిసిఎల్‌లో పనిచేయడం వల్ల భూసమస్యలపై కాస్త అవగాహన వుందని తద్వారా ఇక్కడ పనిచేయడం తాను అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. వెనుకబడిన జిల్లాగా చెబుతున్నప్పటికి ఇక్కడ ప్రభుత్వ పథకాల అమలు చాలా బాగుందని తెలిసిందని అభిప్రాయపడ్డారు. తాను అనంతపురం జిల్లాలో పనిచేశానని అయితే జాయింట్ కలక్టర్ ఇక్కడ బాధ్యతలు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నేను సామాన్య ప్రజల పక్షాన వుంటానని , ఏ ఒత్తిడులకు, ఏ పక్షానికి లొంగనని స్పష్టం చేశారు. నాశక్తి సామర్థ్యాల మేరకు అధికారుల సహకారంతో, పనిచేస్తానని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయవచ్చని తెలిపారు. భూ సమస్యల విషయమై విలేకరులు ప్రశ్నించగా తాను పూర్తి అవగాహనకు వచ్చాకా సాధ్యమైనంత త్వరలో వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే సివిల్ సప్లైస్ విషయంలో కూడా ఆధార్, తంబ్ ఇమ్‌ప్రషన్ పడని కొందరు ఉన్నారని వారికి రేషన్ అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## పడవలో మంటలు

ఉన్నట్లు సమాచారం. పడవలో మంటలు చెలరేగడంలో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఘటన గురించి తెలుసుకున్న వీరవరపులంక వాసులు పలువురు ప్రయాణికులను సురక్షితంగా ఒడ్డుకు తీసుకువచ్చారు. సమాచారమందుకున్న పోలీసులు, అధికారులు ఘటనాస్థలికి హుటాహుటిన చేరుకున్నారు. స్థానికుల సాయంతో మిగతావారిని కూడా రక్షించారు. మంటల ధాటికి పడవ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో పలువురికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. అనంతరం ప్రయాణికులను అక్కడి నుంచి తరలించి వైద్య సేవలు అందించారు.

గ్యాస్ పొయ్యిపై టీ.. వ్యాపించిన మంటలు..

పడవ బయలుదేరిన కాసేపటికే గ్యాస్ పొయ్యిపై టీ కాస్తుండగా ఒక్కసారిగా మంటలు వ్యాపించినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. ఈ మంటలు పక్కనే ఉన్న జనరేటర్‌కు వ్యాపించాయి. మంటలు చెలరేగడంలో బోటు డ్రైవర్ పడవను ఒక్కసారిగా వీరవరపులంక ఇసుక తిన్నెల వైపు మళ్లించాడు. వెంటనే పలువురు ప్రయాణికులు ఇసుకతిన్నెలపైకి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. చిన్నారులు, వృద్ధులను బోటులోని యువకులు కాపాడారు. అక్కడే ఉన్న పలువురు స్థానికులు కూడా పడవ వద్దకు చేరుకొని పలువురిని రక్షించారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు.

చంద్రబాబు ఆరా..

పాపికొండలు యాత్రకు వెళ్లిన పడవ ప్రమాదానికి గురైన ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీశారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. ప్రయాణికుల క్షేమ సమాచారంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని ఆదేశించారు.

## నేపాల్-భారత్ సంబంధాల పటిష్టానికి రామాయణ సర్క్యూట్ ప్రారంభం

- ఉత్తర్రపదేశ్‌ల మధ్య బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఎన్నో శతాబ్దాలుగా జనక్‌పూర్-అయోధ్యల మధ్య సత్సంబంధాలు ఉన్నాయని, ఈ బస్సు సర్వీసు ద్వారా ఆ బంధం మరింత బలపడనుందని వ్యాఖ్యానించారు. నేపాల్- భారత్‌ల మధ్య మతపరమైన పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ సర్వీసును ప్రారంభించినట్టు సమాచారం.

రామాయణ్ సర్క్యూట్ థీమ్‌లో భాగంగా భారత్‌లోని అయోధ్య, నందిగాం, హంపి, నాగ్‌పూర్‌తో సహా 15 ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పించనున్నారు. నేపాల్ రాజధాని ఖట్మాండూ నుంచి 225 కిలోమీటర్ల దూరంలో ఉన్న జనక్‌పూర్ సీతమ్మ వారి జన్మస్థానంగా ప్రసిద్ధికెక్కింది. కాగా అక్కడి నుంచి ఉత్తర్రపదేశ్‌లోని అయోధ్య (రామ జన్మభూమిగా ప్రసిద్ధి) వరకు రామాయణ్ సర్క్యూట్ పేరిట బస్సు సేవలు అందుబాటులోకి రానున్నాయి.

మార్చుకోవాలి. 175 నియోజకవర్గాలలో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత నాపై ఉంది అని చంద్రబాబు చెప్పారు.

దాడిలో టీడీపీ నేతలుంటే సస్పెండ్ చేయండి: చంద్రబాబు

బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాపై జరిగిన దాడిని సీఎం చంద్రబాబు తీవ్రంగా తప్పుబట్టారు. అమిత్‌షాపై దాడి చేసినవారిలో టీడీపీ నేతలుంటే సస్పెండ్ చేయండని పార్టీ రాష్ట్ర నేతలకు చంద్రబాబు ఆదేశించారు. అమిత్‌షా కాన్వాయ్‌ని టీడీపీ కార్యకర్తలు అడ్డుకుని.. ఆందోళనకు దిగడాన్ని చంద్రబాబు ఖండించారు. తెలుగు తమ్ముళ్ల తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కారాదని సూచించారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హెచ్చరించారు.

## హామీలు నెరవేర్చే వరకూ ధర్మపోరాటం కొనసాగిస్తా

తిరుమలలోని అలిపిరి వద్ద భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా కాన్వాయ్‌పై జరిగిన రాళ్లదాడి ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని పార్టీ శ్రేణులను ఆదేశించారు. పార్టీ క్రమశిక్షణకు బద్ధులై అందరూ వ్యవహరించాలని.. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలిసీ తెలియని ప్రవర్తనతో పార్టీకి చెడ్డపేరు తీసుకురావొద్దని.. ఏ సమయానికి ఎలా స్పందిచాలనేది అందరూ తెలుసుకోవాలని మందలించారు. అధికారంలో ఉన్నప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు.

రాళ్లదాడి దురదృష్టకరం: సోమిరెడ్డి

అమిత్‌షా కాన్వాయ్‌పై రాళ్లదాడి ఘటన దురదృష్టకరమని మంత్రి సోమిరెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. భాజపా నేతలే రెచ్చగొడుతున్నారని.. వారి వ్యాఖ్యలను కర్ణాటక ప్రజలు సైతం గమనిస్తున్నారని చెప్పారు.

అమిత్‌షా వాహనంపై రాళ్లు పడలేదు: మంత్రి చినరాజప్ప

అమిత్‌షా వాహనంపై రాళ్లు పడలేదని.. వెనక ఉన్న వాహనాలపై రాళ్లు పడ్డాయని హోంమంత్రి చినరాజప్ప వెల్లడించారు. మరోవైపు భాజపా వాళ్లే రెచ్చగొట్టారనే వాదన విన్పిస్తోందని ఆయన వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు వ్యవహరించినా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## క్లీన్ గంగా ఫండ్‌కు నెల జీతాన్ని విరాళంగా ఇవ్వండి!

తమ వంతు సాయంగా నెలజీతాన్ని విరాళంగా ఇవ్వాల్సిందిగా రాష్ట్రపతికి, ప్రధానికి లేఖ రాశాం. కేవలం వీరినుంచే కాకుండా వివిధ ఎన్జీవోల నుంచి, వ్యక్తిగత సహాయాన్ని స్వాగతిస్తున్నాం. ఇప్పటికీ క్లీన్ గంగా ఫండ్(సీజీఎఫ్)కు రూ.250కోట్ల వరకూ నిధులొచ్చాయి. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలనూ తమ నెల జీతాన్ని విరాళంగా ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం. ఆసక్తి ఉన్న సాధారణ ప్రజలు కూడా ఇందులో భాగస్వాములు కావొచ్చు. ప్రజలు తమకు తోచినంత రాళంగా ఇవ్వొచ్చు. కొంతమంది రూ.300కూడా విరాళంగా అందజేశారు. అంతేకాకుండా ప్రవేటు రంగం పరిధిలో ఉన్న భవన నిర్మాణాలు, రోడ్లు, ఘాట్ల నిర్మాణాలు, వినోద రంగాల్లో ఉన్న వారి దగ్గర్నించీ విరాళాలు స్వాగతిస్తున్నాం. అయితే విరాళంగా ఇచ్చే నగదుకు పన్ను మినహాయింపు ఉంటుంది అని ఆయన తెలిపారు.

కాలుష్యంతో కూరుకుపోయిన గంగానదీ ప్రక్షాళనకై కేంద్ర ప్రభుత్వం 2015లో నడుం బిగించింది. 2015-2020లోపు పూర్తిగా ప్రక్షాళన చేసి నదికి పూర్వ రూపు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందుకు గానూ కేంద్ర ప్రభుత్వం రూ.20,000కోట్లు కేటాయించింది.

## చిదంబరం కుటుంబానికి బిగ్ షాక్..!

హోదాపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని అమిత్‌షా దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో అమిత్‌షా కాన్వాయ్‌పై ఓ నిరసనకారుడు రాళ్లదాడికి పాల్పడ్డాడు. రాళ్లదాడికి పాల్పడిన ఆందోళనకారుడిని పోలీసులు అరెస్ట్ చేసి అలిపిరి పోలీసుస్టేషన్‌కు తరలించారు. శుక్రవారం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో తిరుమల శ్రీవారిని అమిత్ షా దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆలయానికి చేరుకున్న అమిత్ షాకు తితిదే అధికారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం పలికి శేషవస్త్రంతో సత్కరించారు. జేఈవో శ్రీనివాసరాజు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్ర పటాన్ని అందజేశారు. అమిత్ షా తన మనవరాలితో కలిసి తులాభారం ద్వారా బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

శాఖ ఆరోపించింది. ఇది బ్లాక్ మనీ చట్టం ఉల్లంఘన కిందే వస్తుందని పేర్కొంది. విదేశాల్లో నల్లధనం కూడబెట్టిన భారతీయులను ప్రాసిక్యూట్ చేసేందుకు మోదీ ప్రభుత్వం 2015లో ఈ చట్టాన్ని తీసుకువచ్చింది. కార్తీకి, ఆయన కుటుంబ సభ్యులకు ఇటీవల ఐటీ శాఖ నోటీసులు కూడా జారీ చేసింది. అయితే దీనిని మద్రాసు హైకోర్టులో కార్తీ సవాలు చేశారు. మరో టాక్స్ అథారిటీకి గత ఏడాది తాను ఆస్తులు, లావాదేవీలకు సంబధించిన వివరాలను సమర్పించినందున దర్యాప్తుకు హాజరుకాలేనని, ఒక వ్యక్తిపై ఒకే చట్టం కింద సమాంతర విచారణ జరపడం సరికాదని కార్తీ వాదించారు. అయితే ఆయన రిట్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది.

# అమిత్‌షాకు తిరుపతిలో నిరసనల సెగ

హోదాపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని అమిత్‌షా దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో అమిత్‌షా కాన్వాయ్‌పై ఓ నిరసనకారుడు రాళ్లదాడికి పాల్పడ్డాడు. రాళ్లదాడికి పాల్పడిన ఆందోళనకారుడిని పోలీసులు అరెస్ట్ చేసి అలిపిరి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

శుక్రవారం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో తిరుమల శ్రీవారిని అమిత్ షా దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆలయానికి చేరుకున్న అమిత్ షాకు తితిదే అధికారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం పలికి శేషవస్త్రంతో సత్కరించారు. జేఈవో శ్రీనివాసరాజు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్ర పటాన్ని అందజేశారు. అమిత్ షా తన మనవరాలితో కలిసి తులాభారం ద్వారా బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



37వ వార్డు పరిధిలో గల శ్రీనివాస్‌నగర్ గ్రామంలో నివసిస్తున్న యెల్లపు త్రినాధ్ అనే వ్యక్తి చనిపోయినందున అతని కుటుంబ సభ్యులైన యెల్లపు మహాలక్ష్మినాయుడుకు 37 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు చంద్రన్న బీమా డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న బీమా మిత్ర సభ్యురాలు ధనలక్ష్మి , చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తాటిపూడి పైపులైన్ పనులనుల యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

### జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: తాటిపూడి పైపులైన్ పగిలినందున ప్రజలకు తాగునీటి ఇబ్బంది ఏర్పడకుండా యుద్ధ ప్రాతిపదికన పైపులైన్ మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం రాత్రి సంభవించిన పైపులైన్ లీకేజి పనులను శుక్రవారం పరిశీలించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పైపులైన్ ప్రమాదానికి కారణాలను జోనల్ కమిషనర్ సత్యనారాయణ, ఇ.ఇ రాజారావు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పైపులైన్ వలన త్రాగునీరు ప్రవహించిన బిఎస్ఎన్ఎల్ కార్యాలయ ప్రాంగణం గోపాలపట్నం ఆసుపత్రి రహదారులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సత్య నారాయణ, ఇ.ఇ రాజారావు, ఏసిపి రామలింగారెడ్డి, .ఏ.యం. ఓ.హెచ్ డా.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు. తదుపరి పెందుర్తి సాయినగర్ కల్వర్టు ను పరిశీలించి పలు సూచనలు చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అన్ని విధాలా మేలు



విశాఖపట్నం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బాల బాలికలకు అన్ని విధాలా మేలు అని చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం అన్నారు. శుక్రవారం ఎంవీపీ కాలనీలోని వివిధ సెక్టార్‌లో నివాసం వుంటున్న పేద, మధ్య తరగతి అత్యధిక సంపన్న వర్గాల వారిలో ప్రభుత్వ విద్యయే ముద్దు పేరిట సిఆర్‌పిఎఫ్ విశాఖజిల్లా అధ్యక్షుడు పి.సత్యకుమారి రూపొందించిన అవగాహన కరపత్రాలను గడప గడపకు పంచి అన్ని వర్గాల ప్రజలలో ప్రభుత్వ పాఠశాలల విద్యపై వినూత్నంగా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా చైల్డ్‌రైట్స్ ప్రొటక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వం కల్పిస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్ధులతో పాటు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ అన్ని రంగాల్లోనూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా హంగు, ఆర్భాటాలు లేకుండా నిశబ్ధ విప్లవం సృష్టిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ పాఠశాలలు పేరుతో పిల్లలపై లేనిపోని ఒత్తిడిని పెంచి వారి జీవితాలను ముళ్ళ బాటలోకి నెట్టొద్దన్నారు. సిఆర్‌పిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పి.సత్యకుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్చి వారికి అన్ని విధాలా చక్కని భవిష్యత్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి.శకుంతల మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల ప్రచారాలు, హంగు ఆర్భా టాలను చూసి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, కె.ఎల్లయ్య, బిఎల్.రెడ్డి పాల్గొన్నారు.

**WANTED SALESMEN**
Age below 35 yrs(M/F)
Should have minimum experience in gold sales with DEGREE (P/F)
Walk-in-Interview
12th May onwards
at the address given below with Bio-data & Photograph
**M.V.S. Jewel Park**
Ramatalkies Road, Vizag.
Ph: 93915 66555

# విద్యుత్ వినియోగదారుల నుండి అదనపు లోడు క్రమబద్ధీకరణకు స్పందన

## ఏపీడీపీఈసీడీఎల్ సీఎండి హెచ్‌వై దొర



విశాఖపట్నం: అదనపు లోడును స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకునే వారికి 50% రాయితీ పథకానికి విద్యుత్ వినియోగదారుల నుండి స్పందన లభిస్తుందని సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హెచ్‌వై దొర పేర్కొన్నారు.

ఏపీఈఆర్‌సీ అదేశాల ప్రకారంగా అదనపు లోడు కలిగ ఉన్న వినియోగదారుడు కిలో వాట్ ఒక్కంటికి 1200 రూపాయలు చొప్పున డెవలప్‌మెంటా చార్జీల రూపంలో చెలించవలసి ఉండగా అదనపు లోడు క్రమబద్ధీకరించుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన గృహ వినియోగదారులు 600 రూపాయలు చొప్పున చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదనపు లోడుకు సెక్యూరిటీ డిపాజిట్‌గా ప్రస్తుతం ఉన్న ఛార్జీలు అదనంగా యదావిధిగా చెల్లించవలసి ఉంటుందన్నారు.

సంస్థ పరిధిలో 5 జిల్లాల నుండి మే 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు 507 మంది గృహ విద్యుత్ వినియోగదారుల 925 కిలోవాట్ల అదనపు లోడును క్రమబద్ధీకరించుకునేందుకు డెవలప్‌మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ రూపంలోనూ 7.36.000 రూపాయలు చెల్లించారు.

ఏపీడీపీఈసీడీఎల్ పరిధిలో ఈఏడాది వినియోగం పెరిగిందని విద్యుత్ సంస్థ సీఎండి దొర తెలిపారు. వినియోగదారులు వాడుతున్న విద్యుత్ పరికరాలు ఎక్కువగా ఉంటే ట్రాన్స్‌ఫార్మర్ లో లోపముతో కాలిపోవటము గాని, లేదా పాడయిపోవడము జరుగుట వలన విద్యుత్ అంతరాలు ఏర్పడుతున్నాయి.

ఈ లోపమును అధిగమించుటకు విద్యుత్ వినియోగదారులు స్వచ్ఛందంగా ఎడిషనల్ లోడును క్రమబద్ధీకరించుకోవాలని ఆయన అన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు వినియోగదారులు దీనిని వినియోగించుకోవాలని అన్నారు. కిలో వాట్ ఒక్కంటికి 600 రూపాయలు చొప్పున మీ-సేవ కేంద్రముల ద్వారా చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలన్నారు.

సమయం దాటిపోతే వినియోగదారులు కిలో వాట్ ఒక్కంటికి 1200 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని అన్నారు. ఈ విషయమై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు తగి విధంగా ప్రచారం కల్పించాలని 5 జిల్లాల సూపరెంటింగ్ ఇంజనీర్లను సీఎండి హెచ్‌వై దొర ఆదేశించారు.

## వితంతువులకు నిత్యావసర సరుకుల పంపిణీ



భీమునిపట్నం: మానవసేవ చేసుకుంటే మాధవ సేవ చేసినట్లేనని విశ్రాంత పి.డి. సత్యనారాయణ అన్నారు . స్థానిక కృష్ణా కాలనీలో వున్న నవజీవన్ సేవా ఆశ్రమం వారి ఆధ్వర్యంలో 35 మంది వితంతువులుకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలనీ ఆయన అన్నారు. వచ్చే నెల నుండి వీళ్ళకి చీరలు కూడా అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం వితంతువులుకు, ఆశ్రమ నిర్వాహకులు శ్రీ స్వాతి, పాత్రుడు ల తమ సొంత సొంత ఖర్చులతో సుమారు 35 మంది వితంతువులుకు బియ్యం, తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఇందులో లైన్ మైలపల్లి షణ్ముఖరావు, యానాపు శ్రీనివాసరావు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సౌర, పవన్ విద్యుత్ ఉత్పత్తిలో వృద్ధి

## ఏపీడీపీఈసీడీఎల్ సీఎండి హెచ్‌వై దొర




ఆంధ్రా యానివర్సిటీః సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో రాష్ట్రం ఎంతో వృద్ధి సాధించిందని ఏపిఇపిడిసిఎల్ సిఎండి హెచ్.వై దొర అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ' కన్వర్టర్స్ అండ్ కంట్రోలర్స్ ఆఫ్ ఫోటో వోల్టిక్ సిస్టం'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 2020 నాటికి పదివేల మెగా వాట్‌ల సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా రాష్ట్ర పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4 వేల మెగా వాట్‌ల సౌర, మరో నాలుగు వేల మెగావాట్‌ల పవన విద్యుత్‌లను ఉత్పత్తి చేయడం జరుగుతోందన్నారు. నాలుగైదు సంవత్సరాల క్రితం వరకు ఒక మెగావాట్ సౌర విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ నిర్మాణానికి రూ 7 కోట్లు వరకు ఖర్చుఅయ్యేదని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో నేడు కేవలం 4 కోట్లతో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరుగుతోందన్నారు. సౌర విద్యుత్ రంగంలో ఎంతో ప్రగతి, అభివృద్ధిని రాష్ట్రం సాధిస్తోందన్నారు. మరింత బలం, సుస్థిరత సాధించే దిశగా శిక్షన ఉపకరిస్తుందన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తి రంగంలో స్వయం సంవృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. నేడు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టిసారించడం జరుగుతోందన్నారు. నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను అందించే దిశగా రాష్ట్రం పూర్తిస్థాయిలో సిద్ధం కావాల్సి ఉందన్నారు. వర్సిటీలో ఏర్పాటు చేస్తున్న సీమెన్స్ కేంద్రం విభిన్న నైపుణ్యాలను అభివృద్ధి చేయడం వీలవుతుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ సృజనాత్మకంగా పనిచేసే యువతకు ఆవిష్కరణల వేదికగా ఇటువంటి సదస్సులు నిలుస్తాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇన్నోవేషన్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐఐటి ఢిల్లీ ఆచార్యులు సుకుమార్ మిశ్రా మాట్లాడుతూ విభిన్నదేశాలను ఇంధన వనరుల ఆధారితంగా అనుసంధానం చేయాలన్నారు. దీని ఫలితంగా దేశాలు మధ్య వివాదాలు తగ్గిపోతాయన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తి రంగంలో భవిష్యత్తులో భారత్ ఎంతో ప్రగతి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య కె.వైశాఖ్, సదస్సు కన్వీనర్ ఆచార్య కె.పద్మ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## గీతంలో జాతీయ సాంకేతిక దినోత్సవం




సాగర్‌నగర్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన వ్యవహారాల విభాగం, గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం సయుక్తంగా శుక్రవారం నేషనల్ టెక్నాలజీ డే సదస్సును నిర్వహించాయి. ఈ సదస్సును గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మిప్రసాద్ ముఖ్య ఆతిధిగా హాజరై ప్రారంబించారు. సెట్విస్ మేనేజర్ వై. శ్రీనివాసురావు, కె.వి.ఎస్.ఎన్.మూర్తి క్షేత్ర ఆధికారి బి.ఎస్.ప్రకాశ్‌రావు, గీతం ఎన్ఎస్ఎస్.కో ఆర్డ్‌నేటర్ డాక్టర్ జి.వి.స్వామి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రమ్ ఆధికారులు పాల్గొన్నారు.

## నూతన టెక్నాలజీలపై శిక్షణకు బిఎస్ఎన్ఎల్‌తో ఎంఓయు దేశంలో ప్రథమంగా సంస్థ జిఐఎమ్ ప్రకటన




సాగర్‌నగర్ : ఇంజనీరింగ్ విద్యార్థులకు ముఖ్యంగా ఇసిఇ, ఐటి, కంప్యూటర్ సైన్స్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగావకాశాలు మరింత పెంచే విధంగా సంయుక్త కోర్సుల రూపకల్పనకు భారత సంచార నిగమ్ లిమిటెడ్ (బి.ఎస్.ఎన్.ఎల్) తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శుక్రవారం అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మేరుకు బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ జి.ఆదాం, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ ఒప్పంద పత్రాలపై సంతకం చేశారు.

ఈ సందర్భంగా బి.ఎస్.ఎన్.ఎల్. జనరల్ మేనేజర్ జి.ఆదాం మాట్లాడుతూ దేశంలో ఈ విధంగా విశ్వవిద్యాలయంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం తమ సంస్థకు ఇదే ప్రధమమని పేర్కొన్నారు. గతంలో ఎంప్లాయిబిలిటీ ఎన్‌హన్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ (ఇఇటిపి) కింద 600మందికి పైగా ఇంజనీరింగ్ యువత తమ వద్ద శిక్షణ పొందారని తెలిపారు. గీతం విద్యార్థులకు వైర్‌లెస్,మొబైల్ కమ్యూనికేషన్ల పై శిక్షణతో పాటు బ్రాడ్ బ్యాండ్ సేవలపై అత్యుత్తమ శిక్షణ ఇస్తామన్నారు.ఆప్టికల్ ఫైబర్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ట్రాన్స్‌మిషన్, ఐపి నెట్ వర్కింగ్ వంటి వాటిపైనా శిక్షణ ఉంటుందన్నారు.

గీతం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులకు అవకాశం కల్పింస్తామని తెలిపారు. గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలోని విద్యార్థులకు ఈ శిక్షణ అందుబాటులో ఉంటుందన్నారు.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ సాంకేతికంగా బిఎస్ఎన్ఎల్ దేశంలోనే విస్త ృతమైన మౌలిక సధుపాయాలను కలిగిఉందని , ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని సంకల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, గీతం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఎస్.సాంబమూర్తి, ఇసిఇ విభాగం అధిపతి ప్రొపెసర్ జయశ్రీ, బిఎస్ఎన్ఎల్ ఆధికారులు వి.ఆర్ .కె.శర్మ, బి.రామురావు, ఎమ్.సత్యాప్రసాద్, బి.ఎస్. శ్రీనివాసరావు, ఆర్.వి.ఎస్.మూర్తి పాల్గొన్నారు

## క్షయ వ్యాధి నివారణ పై అవగహన ....

కంచరపాలెం : వరల్డ్ విజన్ , ఐ .సి.డి .ఎస్ మరియు ఆర్.ఎన్.టి.ఈ.పి సంయుక్త ఆధ్వర్యంలో 0 నుండి 5 సంవత్సరాల చిన్నారుల తల్లి దండ్రులకు జీవీఎంసీ 40 వ వార్డు పరిది మహరాణి వీధి వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఉదయం క్షయ వ్యాది నివారణ పై అవగహన కల్పించారు . కార్యక్రమంలో బాగంగా చిన్నారులకు వైద్య పరిక్షలు నిర్వహించారు.

ముఖ్యంగా చిన్నపిల్లల్లో క్షయ వ్యాది లక్షణాలు బరువు తగ్గడం పెరగడం , నిరంతరం గ దగ్గు రావటం , రాత్రి వేళల్లో జ్వరం రావటం , నొప్పిలేని కణితి , ఆయాసం , ఆకలి లేకపోవడం , కీళ్ళ నొప్పులు పొట్ట ఉబ్బరం వాపు , తరచు వాంతులు వాంతులు రావడం , తరచు తలనొప్పి మూర్ఛ , అదే విదంగా పెద్ద వాళ్లలో వ్యాది లక్షణాలు నిరంతరం దగ్గు , కళ్లెలో తెమడ రక్తం పడటం , ఛాతి నొప్పి , బరువు తగ్గడం , ఆకలి మందగించడం , సాయంత్ర వేళల్లో జ్వరం , రాత్రి సమయంలో చెమటలు పట్టడం వ్యాది లక్షణాలన్నారు . ఇంటువంటి లక్షణాలు ఉన్న వారు తక్షణ సమీప ప్రభుత్వ ఆస్పత్రిలో పరిక్షలు నిర్వహించుకొని తగిన చికిత్స పొందాలని ఈసందర్భంగా వరల్డ్ విజన్ సభ్యులు సూచించారు . కార్యక్రమంలో వరల్డ్ విజన్ సభ్యులు టి.మురళి , ఐ .సి.డి .ఎస్ అర్బన్ -1 సూపర్ వైజర్ రాజేశ్వరి , అంగనవాడి కార్యకర్తలు రామలక్ష్మి , మహరున బేగం, పెద్ద సంఖ్యలో చిన్నారులు తల్లి దండ్రులు పాల్గున్నారు .

### నేడే ఆర్డీఓ కార్యాలయానికి శంకుస్థాపన

పెద్దాపురం : ఆర్డీఓ కార్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు శనివారం ఉదయం నిర్వహిచనున్నట్లు ఆర్డీఓ విశ్వేశ్వర రావు తెలిపారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి కె.ఈ. కృష్ణమూర్తి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని అనంతరం బహిరంగ సభ, పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు పంపిణీ జరుగునని తెలిపారు. ఈ సమావేశంలో ఎలిశెట్టి నాని, మంత్రి పి.ఏ. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు అండగా నిలబడదాం!



కంచరపాలెం : ఆడపిల్లలకు అండగా నిలబడదాం అనే నినదంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అర్బన్ -1 ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జీవీఎంసీ 40 వ వార్డు పరిది అంగన్వాడీ కేంద్రం పరిశరాల్లో ర్యాలీ నిర్వహించారు.

ఈసందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అర్బన్ - 1 సూపర్ రాజేశ్వరి మాట్లడుతూ సమాజం మొత్తం ఆడ పిల్లలకు అండగా నిలవాల్సి అవసరం చాలాఉందని, వారి రక్షణ కోసం ప్రభుత్వం చేసిన చట్టాలను సక్రమంగా అమలుచేసేలా కృషి చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు.

తమ పిల్లల పట్ల తల్లి దండ్రులు బాద్యత గా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
**సిగ్నలింగ్ పని**
ఇ-టెండరు ప్రకటన నెం. SNTPVSKP4IBS OT052018, తేదీ. 08.05.2018
పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్‌లో మెయిన్ లైను నందు సిగడం-పొందూరు & శ్రీకాకుళం రోడ్- ఉర్లాం సెక్షన్ నందు మరియు RV లైను నందు పార్వతీపురం-గుమడ & రాయగడ -సింగపూర్ రోడ్ సెక్షన్స్ మధ్యన ఇంటర్మీడియెట్ బ్లాక్ సిగ్నలింగ్ ఏర్పాటు కొరకు అన్ని పనులు.
సుమారు పని విలువ: ₹ 3,07,27,262/-, బయానా: ₹ 3,03,640/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 10,000/-, పని పూర్తి చేయు కాలం: 04 (నాలుగు) నెలలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 13.06.2018న 1200 గంటలు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి ఏడు రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్ (ప్రాజెక్టు), విశాఖపట్నం
PR-13/CB/18-19

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
**ఇంజనీరింగ్ పనులు**
1. టెండరు ప్రకటన నెం. eT-West-WAT-03-2018, తేదీ. 01.05.2018
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు, జగదల్‌పూర్ వారి పరిధి నందలి మల్లిగురా (ఎక్స్) - సిలక్జోరి (ఇన్) సెక్షన్ మధ్యన 30.06.2019తో ముగిసే కాలంనకు సివిల్ జోనల్ పనులు.
పని విలువ సుమారు: ₹ 1,13,68,445/-, బయానా: ₹ 2,06,850/-. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900.00. పని పూర్తి చేయు కాలం: 30.06.2019 ముగింపు వరకు
2. టెండరు ప్రకటన నెం. eT-West-WAT-04-2018, తేదీ. 01.05.2018
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు, కిరందుల్ వారి పరిధి నందలి సిలక్జోరి(ఎక్స్)-కిరందుల్ (ఇన్) సెక్షన్ మధ్యన 30.06.2019తో ముగిసే కాలంనకు సివిల్ జోనల్ పనులు.
పని విలువ సుమారు: ₹ 1,33,88,032/-, బయానా: ₹ 2,16,950/-. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900.00. పని పూర్తి చేయు కాలం: 30.06.2019 ముగింపు వరకు
3. టెండరు ప్రకటన నెం. eT-WAT-South-04-2018, తేదీ. 03.05.2018
పని పేరు: (1) అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ట్రాక్, వాల్తేరు డివిజన్ వారి పరిధీలో మెయిన్ లైనుపైన కి.మీ 763.000 నుంచి 769.000 వరకు అప్‌లైను (దువ్వాడ-గోపాలపట్నం) (ప్యాచెస్‌లో), కి.మీ 872.511 నుంచి 878.000 వరకు, అప్ లైను & డౌన్ లైన్లు మరియు కి.మీ 863.000 నుంచి 868.350 వరకు అప్‌లైను సింహాచలం నార్త్-విశాఖపట్నం-దువ్వాడ స్టేషన్స్ మధ్యన 22.328 కి.మీ పొడవునకు 60 Kg రైల్స్ క్రిందన ప్రస్తుతమున్న PSC-14 స్లీపర్లును (RDSO డ్రాయింగ్ RDSO/T-7008 25T యాక్సిల్ లోడెడ్ ట్రాఫిక్ కొరకు ప్రకారం) కొత్త PSC-14 స్లీపర్లుతో త్రూ స్లీపర్ రిన్యూవల్ (ప్రైమరీ).
(2) అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ట్రాక్, వాల్తేరు వారి పరిధీలో పలాస-విశాఖపట్నం మెయిన్ లైను పైన కోరుకొండ-సింహాచలం నార్త్ స్టేషన్స్ మధ్య కి.మీ 831.000 నుండి 863.000 వరకు అప్ & మిడిల్ (డౌన్) (ప్యాచెస్‌లో) 22.795 కి.మీ పొడవునకు 60Kg రైల్స్ క్రింద వేయబడిన ప్రస్తుతమున్న PSC-14 స్లీపర్లు (25T యాక్సిల్ లోడెడ్ ట్రాఫిక్ కొరకు RDSO డ్రాయింగ్ RDSO/T-7008 ప్రకారం) కొత్త PSC-14 స్లీపర్లు తోటి త్రూ స్లీపరు రిన్యువల్ (ప్రైమరీ).
పని విలువ సుమారు: ₹ 2,90,05,133.44, బయానా: ₹ 2,95,030/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 11,800/-, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.
4. టెండరు ప్రకటన నెం. eT-WAT-South-05-2018, తేదీ. 03.05.2018
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ట్రాక్, వాల్తేరు & అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/మార్షలింగ్ యార్డు/వాల్తేరు వారి పరిధిలో దువ్వాడ (ఇన్)- కోరుకొండ (ఎక్స్) సెక్షన్ మధ్య మరియు విశాఖపట్నం (ఇన్)-గోపాలపట్నం స్టేషన్ మధ్య మెయిన్ లైనుపైన & మార్షలింగ్ యార్డు మరియు సెక్షన్ నందు 30.06.2019తో ముగిసే కాలంనకు సివిల్ జోనల్ పనులు.
పని విలువ సుమారు: ₹ 1,95,38,602/-, బయానా: ₹ 2,47,700/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 30.06.2019
5. టెండరు ప్రకటన నెం. eT-WAT-South-06-2018, తేదీ. 03.05.2018
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ట్రాక్/వాల్తేరు వారి పరిధిలో మెయిన్ లైను పైన ఇంజనీరు-ఇన్‌ఛార్జి వారి సూచనల ప్రకారం ప్లాస్టిక్ పోచ్‌లు, ప్లాస్టిక్ సంచులు, పాలిథిన్ కవర్లలో వదిలి వేసిన ఆహార పదార్థములు, రాలిన ఎండు టాకులు, ప్లాస్టిక్ గ్లాసులు, పగిలినగాజు ముక్కలు, పంటిది చెత్త సామగ్రి శుభ్రం చేయుట ద్వారా రైల్వే ట్రాక్ పరిశుభ్రంగా ఉండేటట్లు చూడటం మరియు సేకరించిన చెత్తను రైల్వే లైనుకు దూరంగా తీసుకు వెళ్ళి నాశనం చేయుట మరియు ఈ పనికి అవసరమైన లీడ్, లిఫ్ట్, అసెంట్, డిసెంట్, రాయల్టీ, పన్నులు, సిబ్బంది, మిషనరీ వగైరా కాంట్రాక్టర్లు కలిగి రెండు సంవత్సరాల కాలం పాటు నిర్వర్తించాలి.
పని విలువ సుమారు: ₹ 26,40,007.04, బయానా: ₹ 52,810/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,540/-. పని పూర్తి చేయు కాలం: 24 (ఇరవై నాలుగు) నెలలు
టెండరు ముగింపు తేదీ & సమయం: (క్ర.నెం. 1 & 2 కొరకు) 12.06.2018న 1330 గంటలకు, & (క్ర.నెం. 3, 4 & 5 కొరకు) 14.06.2018న 1330 గంటలకు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు
PR-73/J/18-19

# విజయభాను సంపాదకీయం

## విష సంస్కృతితో లైంగికదాడులు

కతువా, ఉన్నావ్ లైంగికదాడి ఘటనలు దేశాన్ని కుదిపేశాయి. అణగారిన వర్గాల వారూ, మహిళలూ, పిల్లలూ బలవుతుండటం సమాజ వికృతత్వాన్ని ప్రతిబింబిస్తున్నది. మహిళలు, పిల్లలపై జరుగుతున్న లైంగికదాడులకు హీన, నీలి విషసంస్కృతి కారణంగా చూడాలి. ప్రభుత్వాలు కూడా స్పందించక తప్పని పరిస్థితి నెలకొన్నది. నేరాలు పెరిగిపోవటానికి నేరస్తుల నిర్భీతి తనమే కారణం. సామాజిక హింసకు, నేరాలకు మూలం వ్యక్తిలోపంగా మాత్రమే పరిగణించటం సరికాదు. ప్రతి నేరానికీ దానిదైన ప్రత్యేక సామాజిక, సాంస్కృతిక మూలం ఉంటుంది. కుల, మత వివక్షణ, అణిచివేతలకు, హింసా దౌర్జన్య కాండలకు సమాజంలోని అసమానతల్లో మూలాలు ఉన్నట్లే, అఘాయిత్యాలు అమానుషత్వానికి పరాకాష్టగా కనిపిస్తున్నప్పుడు సహజంగానే సమాజంలో ప్రతిస్పందన తీవ్రంగానే వ్యక్తమవుతున్నది. స్థానికంగానే కాకుండా, దేశం యావత్తూ ఆందోళన వ్యక్తం చేయటమే కాదు, నిరసనోద్యమాలు చెలరేగటం సమస్య తీవ్రతకు అద్దం పడుతున్నది. కతువాలో ఎనిమిదేండ్ల చిన్నారిని అపహరించి ఆరు రోజులు లైంగికదాడి చేసి హత్యచేసిన తీరు భయానకమైనది. ఈ ఘటనపై ప్రజలంతా తీవ్ర నిరసన తెలుపుతూ, దోషులను శిక్షించాలని అంటుంటే, నిందితులకు మద్దతుగా బీజేపీ మంత్రులు ప్రకటనలివ్వటం, ఆ పార్టీ కార్యకర్తలు జాతీయ జెండాలతో ఊరేగి సంఘీభావం ప్రకటించటంపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ప్రధాని మోదీ జోక్యం చేసుకున్నాక కానీ తీరులో మార్పువచ్చింది. ప్రజాందోళనలూ, సమాజ ప్రతిస్పందనల నేపథ్యంలో దీంతో కేంద్ర ప్రభుత్వం పోక్సో చట్టానికి మరింత పదునుపెట్టి సరికొత్త చట్టానికి రూపకల్పన చేసింది. లైంగికదాడి బాధితులు పదహారేండ్ల కన్నా పిన్న వయస్కులైనప్పుడు నిందితులకు ఉరిశిక్ష విధించేలా బిల్లు రూపొందించారు. చిన్నపిల్లలపై లైంగిక నేరాలు అరికట్టడానికి రూపొందించిన పోక్సో చట్టానికి మరింత పదునుపెట్టాలని ప్రభుత్వం చూస్తున్నది. ఆరేండ్ల క్రితం దేశ రాజధాని ఢిల్లీలో దుండగులు ఒక యువతిపై లైంగికదాడి చేసి, క్రూరంగా హింసించి ఉసురు తీసినప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు సాగాయి. ప్రజాగ్రహాన్ని గ్రహించిన నాటి యూపీఏ ప్రభుత్వం లైంగిక నేరాలపై తీవ్ర చర్యలకు వీలు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ప్రజా ప్రతిస్పందనలు, మనోభావాలను పరిగణనలోకి తీసుకున్నదానికి ప్రతీకగా అంతే వేగంగా నిర్భయ చట్టం కూడా వచ్చింది. కానీ దేశవ్యాప్తంగా లైంగికదాడులు తగ్గకపోగా పెరిగాయని ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తుండటం గమనార్హం. సత్వర విచారణలు, తీర్పులు వచ్చి శిక్షింపబడుతామన్న భయం కరువైంది. మరోవైపు నేరస్తులకు వారి సామాజిక సమూహాల మద్దతు, రాజకీయాల అండ తోడవుతున్నది. ఈ క్రమంలోనే నేరాలుచేసి దాన్ని చూపి సమాజాన్ని భయపెట్టి బతుకుతున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. నేరస్తులదే సమాజంపై ఆధిపత్యంగా ఉంటున్న దుస్థితి ఏర్పడింది. నేరాలపై సత్వర దర్యాప్తు, నిందితుల అరెస్టు, పటిష్టమైన సాక్ష్యాధారాలు, న్యాయస్థానాల్లో సత్వర న్యాయవిచారణ, తీర్పులు నేరగాళ్లను భయపెడుతాయి. అంతేకానీ చట్టాలకు పదునుపెట్టి నేరాలను అరికట్టాలనుకోవటంలో సమస్య ఉన్నది. ఏం చేస్తే నేరాలు సమసిపోతాయన్న దాంట్లో ప్రభుత్వాలకు స్పష్టత, అవగాహన కొరవడింది. పౌర సమాజం, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఈ విషయంపై ప్రభుత్వాలకు ఎంత చెప్పినా ఫలితం ఉండటంలేదు. చట్టాలు, కఠిన శిక్షలు నేరాలను అరికట్టలేవని చెబుతూనే ఉన్నారు. కానీ పాలకులు ఆ వైపుగా ద ృష్టిసారించిన దాఖలాలు కనిపించటంలేదు. నిర్భయ చట్టం వచ్చినప్పుడు, వరంగల్‌లో యాసిడ్ దాడి చేసిన ముగ్గురు అనుమానితులు ఎన్‌కౌంటర్లో హతులైనప్పుడు నేరాలు తగ్గుముఖం పడుతాయని అమాయకంగా నమ్మినవారు న్నారు. కానీ వాస్తవం దానికి విరుద్ధంగా ఉన్నది. 2015తో పోలిస్తే, 2016లో ఈ తరహా నేరాలు 82 శాతం ఎక్కువయ్యాయని జాతీయ క్రైం రికార్డుల బ్యూరో తెలిపింది. ఇంకా భయంకరమైన వాస్తవం ఏమంటే గత పదేండ్లలో పసిపిల్లలపై లైంగికదాడులు వందల రెట్లు పెరిగాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ వాస్తవాల నేపథ్యంలోనైనా నేరాల మూలాల్లోకి వెళ్లి పరిష్కారాలు వెతుకకపోతే పరిస్థితి మరింత దిగజారక తప్పదన్న చేదు నిజం భీతి గొల్పుతున్నది. నిస్సహాయులైన వారిపై అమానుషదాడులు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. అణగారినవర్గాల వారూ, మహిళలూ, పిల్లలూ బలవుతుండటం సమాజ వికృతత్వాన్ని ప్రతిబింబిస్తున్నది. సామాజిక హింసకు, నేరాలకు మూలం వ్యక్తిలోపంగా మాత్రమే పరిగణించటం సరికాదు.

### వాకపాడు సంఘటన దోషులను అరెస్టు చేసి

## ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

ఎస్.రాయవరం : వాకపాడు సంఘటన దోషులను అరెస్టు చేసి గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని దళిత కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పతివాడ రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం డిహెచ్‌పిఎస్, డికెఎస్ఎస్ సంఘాల నాయ కులు గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులకు సంఘీభావాన్ని తెలియజేశారు. నేటికీ గ్రామంలోని కొన్ని సంఘటనలు దృష్ట్యా సాంఘిక బహిష్కరణ కొనసాగుతున్నట్లు గుర్తించామన్నారు.

డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ దోషులను అరెస్టు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కౌంటర్ కేసులు పెట్టి ఇంకా దళితులను భయపిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో డికెఎస్-ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేచలపు ప్రకాశరావు, డివిజన్ అధ్యక్షుడు చిట్ల చతిపతి, స్థానిక నాయకులు లింగరాజుపాలెం సురేష్, మాకవరపాలెం సర్పంచ్ మాణిక్యం, డికెఎస్ఎస్ నాయకులు బెల్లాల రాజు, మట్ట చంటి గ్రామస్థులు, లక్ష్మి, అప్పారావు, నూకరాజు పాల్గొన్నారు.

## 47వ రోజు దీక్షలో సోమలింగపాలెం గ్రామస్థులు

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణంలో ఆంధ్రాకు ప్రత్యేక హోదా కావాలని, విభజన హామీలు నెరవేర్చాలని కోరుతూ టీడీపీ మండలశాఖ అధ్యక్షులు ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారానికి 47వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో మున్సిపల్ మూడవ వార్డు సోమలింగపాలెం, కౌన్సిలర్ యల్లపు గోపి ఆధ్వర్యంలో గ్రామస్థులు కూర్చోగా వీరందరికి మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్లా రమాకుమారి పూలమాలలు వేసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేవరకు తమ దీక్షలు కొనసాగిస్తామని రోజుకో వార్డు ప్రజలు దీక్షలో కూర్చుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, ఆడారి శ్రీధర్, మళ్ల కొండబాబు, రిటైర్డ్ టీచర్స్ అబ్దుల్లా కె.సత్యనారాయణ, మళ్ల జగన్, పరవురాముడు, పిళ్లా రామారావు, సోమలింగపాలెం గ్రామస్థులు ఉన్నారు.

## 17 నుంచి చింతాలమ్మ ఉత్సవాలు

కొయ్యూరు : కొయ్యూరు, గొలుగొండ మండలాల ప్రజల ఆరాధ్యదైవం చింతాలమ్మ ఉత్సవాలను ఈ నెల 17 నుంచి 21 వరకు ఘనంగా నిర్వహించనున్నారు. కొయ్యూరు, కేడిపేటకు చెందిన మోటారు యూనియన్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు.

ఘాట్‌రోడ్డులో ప్రయాణించే వాహనాలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చింతాలమ్మ కాపాడుతుందని భక్తుల నమ్మకం, గొలుగొండ, కొయ్యూరు మండలాలకు చెందిన వాహనాలు ఎక్కువగా ఈ దారిలో ప్రయాణిస్తాయి. ఉత్సవాల మొదటి రోజు గరగలను కేడిపేట నుంచి కొయ్యూరు వరకు ఊరేగిస్తారు. గత రెండు సంవత్సరాల నుంచి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు తాకిడి పెరుగుతోంది.

ఆదివారం దూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకొని ఆలయం వద్దే వండుకొని భోజనాలు చేస్తారు. అయితే ఇక్కడ సరైన వసతులు లేకపోవడం వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు.

## వింత వ్యాధితో వారం రోజుల్లో 10 పశువులు మృతి

కొయ్యూరు : వింత వ్యాధితో గత వారం రోజుల్లో 10 పశువుల మృతి చెందాయని రేవళ్ల వ్యవసాయ కూలీలు జన్ని నాగేంద్ర, కవిలి సూరిబాబు తెలిపారు. నోట్లో నుండి నురగ వచ్చి ముక్కులో రక్తం కారడం, కాళ్లు పడిపోతున్నాయని వ్యాధికిగురైన ఒక్క రోజులోనే చనిపోతున్నాయన్నారు. రేవళ్లు గొడ్లపల్లి చిన్నారావుకి చెందిన నాలుగు ఎద్దులు ఉమ్మడి రాంబాబుకి చెందిన రెండు ఎద్దులు, బూరుగుపోతురాజుకి చెందిన రెండు ఎద్దులు, కవిలి సూరిబాబుకి చెందిన ఆవు, దూడ ఈ వ్యాధికిగురై మరణించాయన్నారు. వ్యాధి విషయమై ప్రభుత్వ పశువైద్యశాలకి వెళ్లినా సిబ్బంది లేరని అన్నారు. ఇలాంటి వ్యాధి గతంలో చూడలేదని వెంటనే పశువైద్యులు గ్రామంలోని మిగిలిన పశువులకు వ్యాధి రాకుండా వైద్యం అందించాలని కోరారు.

## మండల ప్రత్యేకాధికారిగా సుధాకర్

రోలుగుంట : మండల ప్రత్యే కాధికారిగా సుధాకర్ నియామితు లయ్యారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు.

గతంలో ఇక్కడ పని చేసిన ఆనందరావు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో లీగల్ మెట్రాలజీ శాఖలో కంట్రోలర్ అధికారిగా పని చేస్తున్న సుధాకర్‌ను నియ మించారు.

## చరిత్రలోనే అతిపెద్ద రాకాసి అల..!!



వెల్లింగ్టన్ : దక్షిణార్ధగోళంలో భారీ ఎత్తైన రాకాసి అలను న్యూజిలాండ్ శాస్త్రవేత్తలు గుర్తించారు. దాదాపు 23.8 మీటర్ల ఎత్తున రాకాసి అల నౌకపై విరుచుకుపడినట్లు వెల్లడించారు. అల ఎత్తు ఎనిమిది అంతస్తుల మేడకు సమానంగా ఉంటుందని పేర్కొన్నారు. న్యూజిలాండ్‌కు దక్షిణాన 700 కిలోమీటర్ల దూరంలో గల క్యాంప్‌బెల్ ద్వీప సమీపాన ఈ ఘటన జరిగినట్లు వివరించారు.

2012లో కూడా ఇదే ప్రాంతంలో 22.03 మీటర్ల ఎత్తుగల భారీ అల సంభవించింది. వీటికంటే అతి భారీ అలలు సంభవిస్తాయని భావిస్తున్నట్లు వివరించారు. కాగా, ఇప్పటివరకూ భూమి మీద అతిపెద్ద రాకాసి అల అలస్కా తీరంలోని లితుయా అగాథం వద్ద సంభవించింది. 1958లో సంభవించిన ఓ భారీ భూకంపం కారణంగా ఇక్కడ అలలు 30.5 మీటర్ల ఎత్తున ఎగసిపడ్డాయి.

### కవి సమయం

## 'జీవన ప్రయాణం'

కలసి మెలసి మెలుగుదాం  
చేయి చేయి కలుపుదాం  
కలుపుగోరు జీవితాలు గడుపుదాం.  
అన్ని వున్న భారతావనిలో...  
పుణ్యమైన పుడమిన పుట్టినాం;  
శ్రమ జీవన సాధనలో...  
కలిమి గలిగి యెదుగుదాం.  
కరువు పెరిగి బుఱ్ఱన  
బరువు బుట్ట యెలాన?  
ధరలు అదుపు చేయాలోయ్  
పాలన అని పించాలోయ్  
మాటలతో కోటలు కావు  
గాంధీబాబు చెప్పిందినవోయ్;  
పల్లె, పేట పాటులతో...  
నిండివున్న నవ్వులతో...  
నిక్కచ్చి స్వరాజ్య మోనోయ్

...కవితా రచన  
మజ్జి శ్యామసుందరరావు  
సెల్ నెం: 9290839512

## పంచాంగం

మాసం : చైత్ర ; తిథి: ద్వాదశి రా.8.23; ఉత్తరాభాద్ర ఉ.8.22; రా.వ 11.34ల 1.12 — శనివారం 12-05-2018

**మేషం** : ప్రియతములతో విరామ కాలక్షేపాలతో పాల్గొంటారు. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. ఇంటా బయటా సమస్యలు తలెత్తినా తెలివితో పరిష్కరిస్తారు. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. **వృషభం** : విదేశీ యత్నాలలో కొన్ని అవాంతరాలు ఎదురైనా విజయం సాధిస్తారు. వ్యాపారాభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెర వేరు తాయి. రుణ విముక్తులు కావాలనే మీ ఆలోచన ఫలిస్తుంది. సోదరీ, సోదరులతో కలహాలు తలెత్తుతాయి. **మిథునం** :రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులను ఎదుర్కొంటారు. డాక్టర్లు అరుదైన శస్త్రచికిత్సలను సమర్థంగా పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. పెద్దల ఆరోగ్యములో మెళకువ అవసరం. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. బంధు మిత్రులను కలుసు కుంటారు. **కర్కాటకం** : రాజకీయ నాయకులకు మంచి పేరు, ఖ్యాతి లభి స్తుంది. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. స్త్రీలకు తలపెట్టిన పనిలో ఆటంకాలను ఎదుర్కొంటారు. అనవసరపు సంభాషణ వల్ల సహోద్యోగులతో ఆకస్మిక భేదాభిప్రాయాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రముఖుల కలయికతో పనులు పూర్తవుతాయి. **సింహం** : ఇతరులను ధనసహాయం అడగటానికి అభిజాత్యం అడ్డువస్తుంది. వృత్తుల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందు తారు. ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. షాపు గుమాస్తాలు, అకౌంట్లకు ఒత్తిడి, పనిభారం అధికం. **కన్య** : బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కుటుంబీకుల కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. పోస్టల్, టెలిగ్రాఫ్, కొరియల్ రంగాలవారికి శ్రమాధిక్యత. జూదాల్లో ధననష్టం, చికాకులు ఎదుర్కొంటారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం ఆలోచన విరమించుకోవడం మంచిది. **తుల** : చిన్ననాటి వ్యక్తుల కలయిక సంతోషం కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల పనివారికి ఒత్తిడి, చికాకులు వంటివి అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునః ప్రారం భించేందుకు చేయు యత్నాలు కలిసివస్తాయి. కోర్టు వ్యవహారాలు అను కూలిస్తాయి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** :ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంహంలో చికాకులు తొలగిపోయి మాన సిక ప్రశాంతత నెలకొంటుంది. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. రాజకీయ నాయకులకు ఊహించని మార్పులు చోటుచేసు కుంటాయి. **ధనుస్సు** : ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. ఆస్తి, స్థల వివాదాలు కొలిక్కివస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో కొత్త ఉత్సాహం చోటుచేసుకుంటుంది. విద్యార్థులకు తోటివారి కారణంగా చికాకులు తప్పవు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో పోటీతత్వము పెరుగుతుంది. **మకరం** : ఆదాయ వ్యయాలకు ఏమాత్రం పొంతన ఉండదు. మీ మాటే నెగ్గాలనే పట్టుదల మంచిది కాదు. స్త్రీలకు ఆరోగ్యంలో చిన్న చిన్న చికాకులు తలతెత్త గలవు. జాగ్రత్తలు అవసరం. బ్యాంకు వ్యవహారాల్లో ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ సంస్థల్లోని వారు తోటి వారితో స్నేహ భావంతో సంచరిస్తారు. **కుంభం** :మీ శ్రీమతి వైఖరిలో మార్పు సంతోషం కలిగిస్తుంది. ఆత్మీయుల రాకతో గృహం కళకళ లాడు తుంది. ప్రయాణాల్లో ఊహించని చికాకులను ఎదురవుతాయి. నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. కొబ్బరి పండ్ల పూల వ్యాపారులకు కలిసి రాగలదు. **మీనం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తు తం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. రావలసినధనం అనుకోకుండా చేతి కందుతుంది. విద్యార్థులు అనవసర



## పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేధ కథలు

### సంకీర్తన

**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు, మగవారుగా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మథనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషిని పెళ్ళా డేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహినిగా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారంలో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు. సుద్యుమ్న/ఇల పరమశివుడి తోటలోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం దేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇలగా వ్యవహరిస్తారు.

# ఒడిఎఫ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్






విశాఖపట్నం : జిల్లాలో ఇంకా పూర్తి చేయని ఒడిఎఫ్ పనులను త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మండల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏజెన్సీ ప్రాంత మండలాలు, మైదాన ప్రాంతమైన పాయకరావుపేట మండలాలలో ఒడిఎఫ్ పనులు నిదానంగా జరుగుతున్నాయని, నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పనులను పూర్తి చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంత మండలాలలో ఇంకా 3400 మరుగుదొడ్ల నిర్మాణాలకు గ్రౌడింగ్ చేయాల్సి వుందని, పెండింగ్ లేకుండా జియోట్యాగింగ్ చేయాలన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు ఏ కారణం చేత ఆగిపోయాయి అన్న నివేదికను ఇవ్వాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం రోజు వారి రిపోర్టు పంపాలన్నారు. పనులు అన్ని పూర్తి అయ్యేవరకు ప్రధాన కేంద్రాలలోనే ఉండి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ జి.సృజన, డ్వామా పిడి కల్యాణి చక్రవర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఇ మెహర్ ప్రసాద్ పాల్గొన్నారు.



**అర్జున్ అవార్డు గ్రహీత వెయిట్ లిఫ్టర్ నీలంశెట్టి లక్ష్మి**

అర్జున్ అవార్డు గ్రహీత వెయిట్ లిఫ్టర్ నీలంశెట్టి లక్ష్మి శుక్రవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాప్‌బోర్డు మెంబర్‌గా నామినేట్ అయ్యానని ఈ సందర్భంగా కలెక్టర్‌కు తెలియజేశారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆమెను అభినందించారు. డిఎస్‌డిఓ జూన్ గెలియట్ పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నావల్ కమాండర్ల సమావేశం



విశాఖపట్నం : నేవల్ కమాండర్ల తొలి సమావేశం ఘనంగా ముగిసింది. సంవత్సరాంతంలో జరిగే రెండు సమావేశాల్లో ఇది మొదటిది. కమాండర్ల సమావేశంలో ఽకేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈ సమావేశాన్ని ప్రారంభించారు. ఇండో పసిఫిక్ విభాగాలలో భారత్ నౌకాదళం ఎంతో ఉన్నతమైనదని ఆమె అన్నారు. నావల్‌లో ఉండే హెలికాప్టర్లు, ఫ్లీట్ సపోర్ట్ షిప్పులు మరియు సబ్ మెరైన్లకు భారత ప్రభుత్వం మరింత సంఖ్యలో అందుబాటులోనికి తేనుంది అన్నారు. సొంత సాంకేతికతతో నావల తయారీకై ఎంతో కృషి చేస్తున్నామని అన్నారు. నౌకా నిర్మాణంల ప్రైవేట్ మరియు పబ్లిక్ రంగ తయారీ సంస్థల మరిన్ని ఉద్యోగవకాశాలు కల్పిస్తోందని ఆమె అన్నారు. ఇది సొంత సాంకేతిక నిర్మాణానికి దోహదం చేస్తుందని అన్నారు. సమావేశంలో భాగంగా కొత్త నేవల్ డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. నౌకలకు సంబంధించిన సమాచారమంతా ఇందులో నిర్దిష్టమై ఉంటుంది.

నావల్ కమాండర్లకు ముఖ్య ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణ్యం సహా పదాతి మరియు వాయుదళాల చీఫ్‌లు కూడ సంభాషించారు. తదుపరి కమాండర్ల సమావేశం అక్టోబర్‌లో జరగనుంది.



## గుజరాత్ అల్లర్ల కేసులో సంచలన తీర్పు..

**- 14 మందికి జీవిత ఖైదు - నలుగురికి విముక్తి ఐదుగురికి ఏడేళ్ల చొప్పున కారాగార శిక్ష**

అహ్మదాబాద్ : 2002 గుజరాత్ అల్లర్ల కేసులో గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దోషులుగా తేలిన మొత్తం 14 మందికి కింది కోర్టు విధించిన జీవిత ఖైదును సమర్ధించింది. మరో నలుగురికి విముక్తి కల్పించింది. ఇదే కేసులో ఇంకో ఐదుగురికి ఏడేళ్ల చొప్పున కారాగార శిక్ష విధించింది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో ఆనంద్ జిల్లాలోని ఒడేలో 23 మందిని అల్లరి మూకలు సజీవ దహనం చేశాయి. స్పెషల్ ట్రయల్ కోర్టు ఈ కేసులో మొత్తం 23 మందిని దోషులుగా గుర్తించింది. గతేడాది ఆగస్టులో జస్టిస్ హర్ష దేవానీ, జస్టిస్ ఏఎస్ సుపెహియాలతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ ముగించి, తీర్పును వాయిదా వేసింది.

2012లో సిట్ కేసులపై విచారించిన ప్రత్యేక కోర్టు మొత్తం 23 మందికి జీవిత ఖైదు విధించింది. దోషులుగా తేలిన వారిలో బీజేపీ మాజీ మంత్రి మాయా కొడ్నానీకి 28 ఏళ్ల జైలు శిక్ష విధించగా.. భజరంగ్ దళ్ నేత బాబూ భజరంగీకి చనిపోయే వరకు జీవిత ఖైదు విధించారు.

# విధినిర్వహణలో అంకిత భావంతో పనిచేయండి



## ఫిర్యాదిదారులతో స్నేహపూర్వకంగా మెలగండి

## కంచరపాలెం ఎస్.ఐ. సూర్యనారాయణ

విశాఖ క్రైం : విధినిర్వహణలో అంకిత భావంతో పని చేసిన నాడే సత్ఫలితాలు సాధించగలుగుతామని కంచరపాలెం ఎస్.ఐ. సూర్యనారాయణ సిబ్బందికి తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పోలీసు కానిస్టేబుళ్లు తమ శిక్షణా కాలాన్ని పూర్తి చేసుకుని పూర్తిస్థాయి సేవలను ప్రజలకు అందించేందుకు వారి వారికి కేటాయించిన పోలీసు స్టేషన్లలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇందులో భాగంగా కంచరపాలెం పోలీసు స్టేషన్‌కు 15 మంది పురుషులు, 8మంది మహిళలు నియమింపబడ్డారు. వీరంతా కాకినాడ, విజయనగరంలలో తమ శిక్షణను ముగించారు. బాధ్యతలు స్వీకరిస్తున్న కానిస్టేబుళ్ళతో కంచరపాలెం పోలీసు స్టేషన్‌లో కంచరపాలెం ఎస్‌ఐ సూర్యనారాయణ మాట్లాడుతూ పోలీసులు తమ విధి నిర్వహణలో స్నేహ భావంతో మెలగాలన్నారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. అప్పుడు మాత్రమే పోలీసులంటే సమాజంలో స్నేహభావం కలుగుతుందని అన్నారు.

## అమిత్‌షాపై
# దాడిని ఖండించండి




విశాఖపట్నం : తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనార్థం కుటుంబ సమేతంగా వచ్చిన బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్ షా పై అలిపిరి దగ్గర టిడిపి గూండాలు చేసిన భౌతిక దాడిని ఖండిస్తూ శుక్రవారం విశాఖ గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలియచేసి, రహదారి ధిగ్బంధం చేశారు. యమ్మెల్సి పివియన్ మాధవ్ మాట్లాడుతూ ఇది చాలా దారుణం, దుర్మార్గం, హేయమైన చర్య ఇది.. మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రి దీనికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలిపారు. ఇలాంటి వికృత చేష్టలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. శాంతిభద్రతలను కాపాడటం చేతగాని హోంశాఖామంత్రి రాజీనామా చేయాలని చెప్పారు. టిడిపి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కార్యక్రమంలో బిజెపి నగర ఉపాధ్యక్షుడు దుర్గరాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు పివి నారాయణరావు, యస్ వి యస్ ప్రకాశరెడ్డి , నరేంద్ర ప్రకాష్ మరియు రాష్ట్ర యువమోర్చ కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, విశాఖ నగర ప్రధాన కార్యదర్శిలు - రవీంద్రరెడ్డి, కేశవకాంత్ దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ విజయానందరెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .




# పోలవరంపై విచారణ వాయిదా

## 'సుప్రీం'లో పిటిషన్‌దాఖలు చేసిన ఒడిశా

దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో ఒడిశా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జులై మూడో వారానికి వాయిదా పడింది. పోలవరం ముంపు సమస్యలపై విచారణ అంశాలను ఖరారుచేసి తేవాలని గతంలో సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్రాలకు సూచించింది. కేంద్ర, రాష్ట్రాలు విచారణ అంశాలను తీసుకురాక పోవడంతో.. అన్ని ప్రభావిత రాష్ట్రాలు కూర్చొని విచారించదగ్గ అంశాలను నిర్ణయించి తదుపరి విచారణకు తీసుకురావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బ్యాక్ వాటర్ సామర్థ్యం దాటితే తెలంగాణకు జరిగే ముంపుపై అధ్యయనం చేసి లిఖితపూర్వకంగా అందిస్తామని న్యాయస్థానానికి తెలంగాణ న్యాయవాది వైద్యనాథన్ చెప్పారు. ముంపు ప్రభావంపై అధ్యయనం చేశామని కేంద్రం తెలపగా.. అన్ని రాష్ట్రాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదన్న సుప్రీంకోర్టు తెలంగాణ, ఒడిశా అభ్యంతరాలను పరిశీలించాలని సూచించింది. విచారణ అంశాలను సుప్రీంకోర్టు వేసవి సెలవుల తర్వాత నిర్ణయిస్తామని జస్టిస్ మదన్ బి.లోకూర్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. కేంద్రం తరఫున పింకీ ఆనంద్, ఒడిశా తరఫున గోపాల సుబ్రమణ్యం, తెలంగాణ తరఫున వైద్యనాథన్ వాదనలు వినిపించారు.

# లాలూకు భారీ ఊరట

రాంచీ : బిహార్ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్రీయ జనతా దళ్ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌కు తాత్కాలిక బెయిలు మంజూరైంది. అనారోగ్యం, వైద్య కారణాల మేరకు ఆరు వారాల తాత్కాలిక బెయిలును రాంచీ హైకోర్టు మంజూరు చేసింది. దాణా కుంభకోణం కేసుల్లో ఆయన జైలు శిక్ష అనుభవిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ప్రస్తుతం తన కుమారుడు తేజ్ ప్రతాప్ వివాహానికి హాజరయ్యేందుకు మూడు రోజుల పెరోల్‌పై విడుదలయ్యారు. ఆయన పాట్నా చేరుకున్నారు.

బిర్సాముందా జైలులో శిక్ష అనుభవిస్తున్న లాలూ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఆయన సన్నిహితులు చెప్తున్నారు.

## విభజనపై సుప్రీంలో అఫిడవిట్‌కు
# బాబుకు ఉండవల్లి లేఖ



రాజమండ్రి: ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ శుక్రవారంనాడు లేఖ రాశారు. ఏపీ రాష్ట్ర విభజనకు సంబంధించి తాను దాఖలు చేసిన పిటిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని కోరారు. అయితే ఏపీ విభజనకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో తాను దాఖలు చేసిన పిటిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆ లేఖలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడును ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు తాను స్థానిక టిడిపి నేతల దృష్టికి కూడ తీసుకెళ్ళానని ఆయన ఆ లేఖలో ప్రస్తావించారు.

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో టిడిపి తెగతెంపులు చేసుకొన్నందున పిటిషన్ దాఖలు చేయాలని ఉండవల్లి అరుణ్ కుమార్ చంద్రబాబునాయుడును ఆ లేఖలో కోరారు. తన పిటిషన్‌పై కేంద్రం అఫిడవిట్ దాఖలు చేయకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు.

ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేస్తే కేంద్రాన్ని నిలదీసేందుకు అవకాశం దక్కుతోందని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగే అవకాశం ఉందని ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# శ్రీదేవి పేరిట రూ.240 కోట్ల బీమా పాలసీ !



న్యూఢిల్లీ : ప్రముఖ సినీ నటి శ్రీదేవి మ ృతిపై సుప్రీంకోర్టులో శుక్రవారం ఆసక్తికర వాదనలు చోటుచేసుకున్నాయి. ఆమె మరణంపై స్వతంత్ర విచారణ జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. సునీల్ సింగ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం కన్విల్కార్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో కూడిన సుప్రీం బెంచ్ కొట్టివేసింది. శ్రీదేవి పేరిట ఉన్న బీమా పాలసీలు ఆమె దుబాయ్‌లో మరణిస్తేనే చెల్లింపులు జరుపుతాయని పిటిషనర్ ఈ సందర్భంగా కోర్టుకు నివేదించారు. ఒమన్‌లో శ్రీదేవి పేరిట ఉన్న రూ.240 కోట్ల ఇన్సూరెన్స్ పాలసీ ఆమె దుబాయ్‌లో మరణిస్తేనే సొమ్మును విడుదల చేస్తారని పిటిషనర్ తరపు న్యాయవాది వికాస్ సింగ్ కోర్టుకు తెలిపారు. మరోవైపు 5.7 అడుగులు ఉండే వ్యక్తి కేవలం 5.1 అడుగుల బాత్‌టబ్‌లో ఎలా పడిపోతారని ప్రశ్నించారు. ?శ్రీదేవి మ ృతికి సంబంధించి దుబాయ్ పోలీసులు చేపట్టిన ఆమె వైద్య, దర్యాప్తు పత్రాలన్నింటినీ భారత్‌కు రప్పించాలని, స్వతంత్ర ఏజెన్సీతో దర్యాప్తు చేయించాలని కోరారు.

అనుమానాస్పద పరిస్థితుల్లోనే శ్రీదేవి మరణించారని వికాస్ సందేహం వ్యక్తం చేశారు. శ్రీదేవి మ ృతిపై విచారణను కోరుతూ దాఖలైన పిల్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేయడంతో సునీల్ సింగ్ మార్చి 9న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. శ్రీదేవి ఈ ఏడాది ఫిబ్రవరి 24న దుబాయ్ హోటల్‌లోని బాత్‌రూమ్ టబ్‌లో ప్రమాదవశాత్తూ పడిపోయి మరణించారని ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించిన విషయం తెలిసిందే.

# మహారాష్ట్ర ఏటీఎస్ మాజీ చీఫ్ హిమాన్షు ఆత్మహత్య



మహారాష్ట్ర : మహారాష్ట్ర యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్ మాజీ చీఫ్, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హిమాన్షు రాయ్ ఆత్మహత్య చేసుకున్నారు. ముంబైలోని మలబార్ హిల్స్‌లో ఉన్న ఆయన నివాసంలో సర్వీస్ రివాల్వర్‌తో తనను తాను కాల్చుకుని చనిపోయారు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఆయన రెండేళ్లుగా బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కొంతకాలంగా మెడికల్ లీవ్‌లో ఉన్న ఆయన బలవన్మరణానికి పాల్పడ్డారు. నోటిలో గన్ పెట్టుకుని కాల్చుకున్నట్లు సమాచారం. కర్తపు మడుగులో పడిఉన్న రాయ్‌ను సిబ్బంది హుటాహుటిన బోంబే హాస్పిటల్‌కు తీసుకెళ్లగా.. అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆయన మృతదేహం బోంబే హాస్పిటల్‌లోనే ఉంది. హాస్పిటల్ బయట పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటుచేశారు.

**బోంబే హాస్పిటల్ బయట పోలీసుల భద్రత**

కాగా, రాయ్ 1988 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి. డిపార్ట్‌మెంటులో అందరితో చాలా కలుపుగోలుతనంగా ఉంటారని ఆయనకు మంచి పేరుంది. ఐపీఎల్ బెట్టింగ్ స్కామ్ దర్యాప్తు, డీజిల్ డాన్ మహమ్మద్ అలీ షేక్ అరెస్టు ఈయన ఆధ్వర్యంలోనే జరిగాయి. అంతేకాకుండా రాయ్ ముంబై క్రైం బ్రాంచ్ చీఫ్‌గా ఉన్నప్పుడే 26/11 ముంబై ఉగ్రవాద దాడి దోషి, పాకిస్థానీ ఉగ్రవాది అజ్మల్ కసబ్‌కు యావజ్జీవ కారాగార శిక్ష పడింది. అలాగే ఈయన ఏటీఎస్ చీఫ్‌గా ఉన్న సమయంలోనే ఐఎస్‌లో చేరడానికి వెళ్లిన కళ్యాణ్ పట్టణానికు చెందిన అరీబ్ మజీబ్ అనే యువకుడిని సురక్షితంగా ఇండియాకు తీసుకువచ్చారు. రాయ్ మరణంతో ముంబై పోలీసు శాఖలో విషాదం అలుముకుంది. నిజాయతీ గల ఐపీఎస్ అధికారిని కోల్పోయామని పలువురు సీనియర్ పోలీసు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శిరీష మరొకరికి దక్కకూడదనే హతమార్చాడు..

హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లాలోని శంకర్‌పల్లి రిసార్ట్‌లో దారుణ హత్యకు గురైన డిగ్రీ విద్యార్థిని శిరీష కేసు వివరాలను శంషాబాద్ డీసీపీ పద్మజ మీడియాకు వివరించారు. తనకు దక్కని శిరీష ఇంకెవరికీ దక్కకూడదనే కోపంతోనే సాయిప్రసాద్ ఈ దారుణానికి పాల్పడినట్లు తెలిపారు. చేవెళ్ల ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రెస్‌మీట్‌లో ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. శిరీష పదో తేదీ ఉదయం 11 గంటలకు కోచింగ్‌కు అని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లింది. ఆమె దిల్‌సుఖ్‌నగర్‌లోని టైమ్స్ ఇనిస్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకుంటోంది. సాయిప్రసాద్ ఆమెతో మాట్లాడాలి అని చెప్పి శంషాబాద్‌కు రావాలని ఫోన్ చేశాడు. అదే సమయంలో అతడు... ప్రగతి రిసార్ట్స్‌లో ఆన్‌లైన్‌లో కాటేజ్ బుక్ చేసి ఆమెను నేరుగా రిసార్ట్స్‌కు తీసుకు వెళ్లాడు. ఈ నేపథ్యంలో నిన్న శిరీషను పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేసాడు. బాత్రూమ్‌కు వెళ్లిన ఆమెపై వెంట తెచ్చుకున్న కత్తితో గొంతుకోసి అతి కిరాతకంగా హత్య చేశాడు. నిందితుడు సాయిప్రసాద్ కొత్తూరులోని ఎన్‌టీడీఎఫ్ కళాశాలలో డిప్లొమా చేసి ఉద్యోగ ప్రయాత్నాలు చేస్తున్నాడు. గత అయిదేళ్లగా ప్రేమ పేరుతో శిరీష వెంట పడుతూ, పెళ్లి చేసుకోవాలని వేధిస్తున్నాడు. గత రాత్రే సాయిప్రసాద్‌ను చిలుకూరు బాలజీ టెంపుల్ వద్ద ఎస్‌ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెళ్లికి నిరాకరించిందనే కోపంతోనే హత్య చేసినట్లు నిందితుడు ఒప్పు కున్నాడు. శిరీష, సాయిప్రసాద్ శంషాబాద్‌లో ఇంటర్మీడియెట్ ఒకే కాలేజీలో చదివారు. ఆ సమయంలోనే ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. అని తెలిపారు. శిరీష మృతదేహానికి పోస్ట్‌మార్టం అనంతరం పూర్తి వివరాలు వెల్లడి అవుతాయని ఆమె తెలిపారు.

# అతడ్ని తొందరగా చంపేయండి!

## మంచు మనోజ్



హైదరాబాద్: దేశంలో చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువైపో తున్నాయి. చిన్నా, పెద్దా, వావీ, వరుస అనే తేడా లేకుండా మృగాళ్లు క్రూరుల్లా ప్రవర్తిస్తున్నారు. ఇటీవల జరిగిన కథువా, ఉన్నావ్ అత్యాచార ఘటనలపై ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు తీవ్రంగా స్పందించారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కాగా, శుక్రవారం ఉన్నావ్ అత్యాచారం కేసు చిక్కుముడి వీడింది. ఈ కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న భాజపా ఎమ్మెల్యే కుల్‌దీప్ సింగ్ సెంగారే ప్రధాన దోషి అని సీబీఐ తేల్చింది.

ఈ నేపథ్యంలో కుల్‌దీప్‌ను వెంటనే చంపేయాలని కథానాయకుడు మంచు మనోజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడిపై దయ చూపొద్దని అన్నారు. న్యాయస్థానం అతడిని వీలైనంత త్వరగా చంపేస్తుందని ఆశిస్తున్నా అని ఆయన ట్వీట్ చేశారు. అత్యాచారాల గురించి మనోజ్ ట్విటర్‌లో ఇటీవల మాట్లాడారు. మన ప్రభుత్వం ఒక్క రాత్రిలో కరెన్సీ నోట్లను మార్చేయగలదు.. కానీ, అత్యాచార కేసుల్లో చట్టాలను మాత్రం మార్చలేదు అని ఉన్న ఓ ఫొటోను పోస్ట్ చేశారు.

# అమితాబ్‌పై ప్రకాశ్‌రాజ్ ఆగ్రహం

## కథువా ఘటనపై మాట్లాడరేం?

చెన్నై : విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్.. బాలీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కథువా అత్యాచార ఘటనపై అమితాబ్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకి ప్రకాశ్ రాజ్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కథువా ఘటన గురించి మాట్లాడమని నేను అమితాబ్‌ను వేడుకున్నాను. ఓ పౌరుడిగా అది నా హక్కు. ఆయనిది అద్భుతమైన స్వరం. ఈ ఘటన గురించి ఆయన మాట్లాడతారని అనుకున్నాను. కానీ ఆయన చాలా తేలిగ్గా.. ఇలాంటి విషయాల గురించి నేను మాట్లాడను అని చెప్పి ఊరుకున్నారు. ఆయన అలా మాట్లాడి ఉండకూడదు. ఎందుకంటే నా ఉద్దేశంలో కథువా ఘటన మత విభేదాల నేపథ్యంలో జరిగింది కాదు. ఓ ప్రాంతం నుంచి గెంటేయడానికి కొందరు వ్యక్తులు బెదిరింపుగా చేసిన అఘాయిత్యం. ఒకే మతానికి చెందినవారైతే వారికే మద్దతు పలుకుతారు. వారి కోసం ఆందోళనల్లో పాల్గొంటారు. నాకు అమితాబ్ అంటే చాలా గౌరవం. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తే నాకేం వస్తుంది? కానీ ఈ విషయం గురించి ఆయన మాట్లాడితే బాగుంటుంది అని పేర్కొన్నారు ప్రకాశ్.

గతంలో ప్రముఖ బాలీవుడ్ నిర్మాత మహేశ్ భట్ కూతురు పూజా భట్ కూడా అమితాబ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పింక్ లాంటి సినిమాలో నటించిన అమితాబ్ నిజ జీవితంలోనూ తన పాత్రను పోషించాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు.

జమ్ముకశ్మీర్‌లోని కథువా ప్రాంతానికి చెందిన అసిఫా అనే ఎనిమిదేళ్ల బాలికను ముగ్గురు వ్యక్తులు కిడ్నాప్ చేసి కొన్ని రోజుల పాటు మాదకద్రవ్యాలు ఇస్తూ అత్యాచారం చేశారు. అంతటితో ఆగకుండా ఆ చిన్నారిని చంపేశారు. కథువా ప్రాంతంలోని ఓ ఆలయం వద్ద బాలిక మృతదేహం దొరకడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఇటీవల కథువా కేసును సీబీఐ పఠాన్‌కోట్‌కు బదిలీ చేసింది.

# రివ్యూ : మెహబూబా




బాలనటుడిగా ప్రేక్షకులకు పరిచయమయ్యారు ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్ కుమారుడు ఆకాశ్ పూరీ. ఆ తర్వాత ఆంధ్రాపోరీ చిత్రంతో కథానాయకుడిగా మారారు. కానీ ఈ సినిమా ఆశించినంత స్థాయిలో విజయం సాధించలేకపోయింది. తన రెండో సినిమాతోనైనా తానేంటో నిరూపించుకోవాలని ఎంతో కష్టపడి తనని తాను నటన పరంగా, లుక్ పరంగా మలుచుకున్నారు. తన తండ్రి తెరకెక్కించిన మెహబూబా చిత్రంతో ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ట్రైలర్‌తోనే సినిమాపై, ఆకాశ్‌పై అభిమానుల్లో అంచనాలు పెరిగిపోయాయి. మరి వారి అంచనాలకు తగ్గట్టే ఆకాశ్ మెప్పించారా? పూరీ జగన్నాథ్ చేసిన కొత్త ప్రయత్నం ఫలించిందా? చూద్దాం.

కథేంటంటే: హైదరాబాద్ కుర్రాడు రోషన్ (ఆకాశ్)కు చిన్నప్పటి నుంచి ఓ వింత సమస్యతో సతమతమవుతుంటాడు. అతన్ని గత జన్మ జ్ఞాపకాలు వెంటాడుతుంటాయి. బీటెక్ పూర్తిచేసిన రోషన్ మిలిటరీలో చేరాలనుకుంటాడు. తనకి హిమాలయాలతో ఏదో బంధం ఉందని అందరితో చెబుతుంటాడు. మిలిటరీలోకి వెళ్లే క్రమంలోనే పాకిస్థాన్‌కు చెందిన అఫ్రీన్ (నేహా శెట్టి)ని కలుస్తాడు. హైదరాబాద్‌లో ఓ ప్రమాదం నుంచి అఫ్రీన్‌ను రక్షిస్తాడు. దాంతో రోషన్ కోసమే ఎదురుచూస్తుంటుంది అఫ్రీన్. అలా రోషన్, అఫ్రీన్‌లు కలవగానే ప్రేమలో పడతారు. ఆ తర్వాత ఇద్దరికీ గత జన్మలోనూ బంధం ఉందని తెలుసుకుంటారు. ఇంతకీ ఆ ఇద్దరి మధ్య ఉన్న గత జన్మ బంధం ఏమిటి? భారత్, పాక్‌కు చెందిన రోషన్, అఫ్రీన్ ఒక్కటయ్యారా? లేదా? తదితర విషయాలు తెరపై చూడాలి.

ఎలా ఉందంటే: కలిసి జీవించేందుకు జన్మజన్మలుగా తపన పడిన రెండు మనసుల కథ ఇది. పూరీ ఒక విభిన్నమైన ప్రేమకథా చిత్రంగా మెహబాబూను తెరకెక్కించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పూరీ మార్క్, వేగం, కమర్షియల్ అంశాలు సినిమాలో మాయమయ్యాయి. దాంతో చాలా సన్నివేశాలు నత్తనడకన సాగుతున్నట్లు అనిపిస్తాయి. తొలి సగ భాగం వరకు కథ ఆసక్తికరంగానే సాగుతుంది. ద్వితీయార్థంలోనూ భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. ఆ తర్వాతే చెప్పడానికి కథేమీ లేకపోవడంతో సన్నివేశాలను సాగదీశారు. తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తి సన్నగిల్లిపోతుంది. ప్రతి సన్నివేశం ప్రేక్షకుడి ఊహకు తగ్గట్టే సాగుతుంది. ప్రీ క్లైమాక్స్‌లో సల్మాన్ ఖాన్ జిందాబాద్, షారుక్ ఖాన్ జిందాబాద్ అని కథానాయకుడు చెప్పే సంభాషణలు..ఆ క్రమంలో వచ్చే సన్నివేశాలు పూరీ మార్క్‌ను గుర్తుచేస్తాయి. తన శైలికి భిన్నంగా పూరీ ఒక నిజాయతీ ప్రేమకథను చూపించేందుకు యత్నించారు.

ఎవరెలా చేశారంటే: నన్ను మా నాన్న పరిచయం చేయడంలేదు. నేనే నాన్నను పరిచయం చేస్తున్నాను అని ఆకాశ్ ఈ సినిమా వేడుకలో చెప్పారు. ఆ మాటలు నిజమే అనిపిస్తాయి మెహబూబా సినిమా చూస్తే. పూరీ సినిమా తీసిన విధానం కంటే ఆయన తనయుడి నటనే సినిమాకి హైలైట్‌గా నిలిచింది. ప్రతి సన్నివేశంలోనూ చాలా కాన్ఫిడెంట్‌గా నటించాడు. నేహా శెట్టి అందం, అభినయం ఆకట్టుకుంటాయి. మురళీ శర్మ, సయాజీ షిండే వంటి ఇద్దరు ముగ్గురు నటులు మాత్రమే తెలిసిన నటులుగా కన్పిస్తారు. ఆ పాత్రలకు కూడా పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ చిత్రం పూరీ తీసిన గత సినిమాల కంటే భిన్నంగా అనిపించినా ఆయనకు మాత్రమే ప్రత్యేకం అనిపించే వేగం ఈ సినిమాలో లేకపోవడం అభిమానులను నిరాశపరుస్తుంది. కథనం పరంగా మాత్రం ఆకట్టుకున్నారు. రియల్ లొకేషన్లలో సినిమాను చిత్రీకరించారు. దాంతో అడుగడుగునా నిర్మాణ విలువలు కన్పిస్తాయి. ఛాయాగ్రహణం, సంగీతం బాగున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్ సహజంగా తీర్చిదిద్దారు.



# కన్నీరు ఆపుకోవడం కష్టం

## మహానటిపై జయప్రకాశ్ నారాయణ్ స్పందన



హైదరాబాద్: ఈ చిత్రం ఆ గొప్ప నటికి మళ్లీ జీవం పోసింది. కన్నీరు ఆపుకోవడం కష్టం.. మహానటి సినిమా చూశాక లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్ అన్న మాటలివి. అలనాటి నటి సావిత్రి జీవితాధారంగా తెరకెక్కించిన మహానటి చిత్రం బుధవారం విడుదలైంది. ఇప్పటికే ఈ సినిమా ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖుల అంచనాలనూ అందుకుంది. సీనియర్ నటీనటులు, దర్శకులు.. ఇలా ఎందరో సినిమా అద్భుతంగా ఉందంటూ సోషల్‌మీడియా ద్వారా తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

తాజాగా జయప్రకాశ్ నారాయణ్ ఈ సినిమా గురించి తన అభిప్రాయాన్ని ట్విటర్ ద్వారా పంచుకున్నారు. మహానటి సినిమా చూశాను. సావిత్రిపై ఎంతో ప్రేమతో ఈ బయోపిక్ తెరకెక్కించారు. అసామాన్య కళాకారిణి. ఈ సినిమాలోని నటీనటులు, తెర వెనుక పనిచేసిన బృందం, నిర్మాతలు, దర్శకుడు చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా ఆ గొప్ప నటికి మళ్లీ జీవం పోసింది. కన్నీరు ఆపుకోవడం చాలా కష్టం. ప్రధాన పాత్రలు పోషించిన కీర్తి సురేశ్, సమంత అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. మీ అందరికీ నా హృదయపూర్వక అభినందనలు. ఈ చిత్రం నన్ను కదిలించింది. చాలా కాలం వరకు నా హృదయంలో నిలిచిపోతుంది అని పేర్కొన్నారు.

వైజయంతి మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని స్వప్న దత్, ప్రియాంక దత్ నిర్మించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. భారత్‌తోనే కాకుండా అమెరికాలోనూ ఈ చిత్రం మంచి ఆదరణ పొందుతోంది.

## విజయవాడ పండ్ల మార్కెట్‌లో తనిఖీలు

విజయవాడ: కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్‌లో విజిలెన్స్, తూనికలు, కొలతలశాఖ అధికారుల తనిఖీలు నిర్వహించారు. మామిడికాయలను మాగబెట్టేందుకు చైన్ పౌడర్ వాడుతున్నట్లు గుర్తించారు. పొలాల్లో వాడాల్సిన మందులను మామిడిపండ్లను మాగబెట్టేందుకు వాడుతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ డీఎస్పీ విజయ్‌పాల్ తెలిపారు. కాగా కార్బైడ్ స్థానంలో చైనా పౌడర్‌ను ప్రభుత్వమే విడుదల చేసిందని, సహజసిద్ధంగా ఉండే మామిడిపండ్లనే విక్రయించడం సాధ్యం కాదని వ్యాపారులు పేర్కొన్నారు. తరచూ తనిఖీలు చేసి తమపై కేసులు నమోదు చేయడం సరికాదని, ప్రభుత్వమే తమ సమస్యకు దారి చూపాలంటూ వ్యాపారులు వాపోయారు.

# మండుతున్న ఎండలు

పెద్దాపురం : పట్టణంలో ఎండల తీవ్రత పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా తాగు నీటి సమస్య అధికం కావడం, కరెంటు కోతలతో తల్లడిల్లిపోతున్నారు. ఎండ వేడిమి సాయంత్రం 6 గంటల వరకు ఉండడంతో ప్రజలు రోడ్డు మీదకు రావడానికి భయపడుతున్నారు. రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే మరింత ఇబ్బందులకు ప్రజలు గురి కావలసి వస్తుందని అంటున్నారు.

# నిత్య అన్నదాన పధకానికి రూ.లక్ష విరాళము



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పధకానికి తూ.గో.జిల్లా మండపేట గ్రామానికి చెందిన పి.సత్తమ్మ ప్రతీనెల కార్తీక శుద్ధ ద్వాదశి రోజున అన్నదానం జరిపించుటకు రూ.1,00,000/ దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర అందజేశారు.

## సత్యదేవునికి బంగారు ఆభరణాలు బహుకరణ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్కి చింతలపాటి. గిరిజ (లేటు) చింతలపాటి. సన్యాసిరాజు 130గ్రాముల బంగారంతో సుమారు రూ.4,16,000/ విలువ కలిగిన 4 లేయర్స్ తో కూడిన హారము మరియు చైన్ తో కూడిన మంగళ సూత్రాలను దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర గార్కి అందజేశారు.

## మంత్రి యనమల జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర స్ధాయి ఎడ్ల పోటీ పందాలు



అన్నవరం/తొండంగి : తూ.గో.జిల్లా తొండంగి మండలం ఎ.కొత్తపల్లి గ్రామంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారి జన్మదినాన్ని పురస్కరించుకొని యనమల ఫాండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పోటీలలో 22 జట్లు పాల్గొనగా అందులో సీనియర్ 6జట్లు,జూనియర్ 16జట్లు పాల్గొన్నాయి.ఇందులో విభాగంగా సీనియర్ విభాగంలో మొదటి స్థానంలో గద్దె పావని పి.నాయకుపల్లి, రెండవ స్ధానంలో సరపు హేమంతకుమార్ కృష్ణరాయుడుపాలెం,వైజాగ్ మూడవ స్థానంలో చుండ్రు సత్యనారాయణ ఆర్.బి.కొత్తూరు వారు, జూనియర్ విభాగంలో మొదటి స్థానంలో యనమల కృష్ణ ఎవి.నగరం, రెండవ స్థానంలో కొప్పక కృష్ణప్రియ రాజమండ్రి, మూడవ స్థానంలో వల్లూరి సత్యేంద్ర కుమార్ సామర్లకోట వారు విజేతలుగా నిలిచారు. తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుల చైర్మన్ శ్రీ యనమల కృష్ణుడు చేతుల మీదుగా బహుమతులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పోల్నాటి శేషగిరిరావు,మండల టీడీపీ అధ్యక్షులు యడ్ల బేతాళుడు(రాజా),మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి చిట్టిమురి సంధ్య,సర్పంచ్ మొయ్యేటి తరకేశ్వరరావు, ఎంపీటీసీ వనపర్తి ఆదినారాయణ మరియు కొత్తపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పధకానికి విరాళం రూ. 1లక్ష 5 వేలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పధకానికి అనంతపురం జిల్లా తాడిపత్రి గ్రామానికి చెందిన ఈసా.రాము,జయలక్ష్మీ దంపతులు కాశీగోత్రం పేరుమీద ప్రతీ సంవత్సరము మే నెల 3వ తేదీన నిత్య అన్నదానం జరిపించవలెనని రూ.1,05,320/- దేవస్థానం పిఆర్వో తులా. రాముడుకు అందజేశారు.

# ఉపాధ్యాయులకు అభినందనలు

యానాం : పదవ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత తీసుకురావడానికి ప్రయత్నించిన ఉపాధ్యాయులను సీనియర్ న్యాయవాది, దళిత నాయకుడు కమిడి విజయకుమార్ పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించి అభినందించారు. పరంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100కి 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం శభపరిణామమని దీనికి శక్తివంచన లేకుండా కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని కొనియాడారు. ఉత్తీర్ణతలతో నూటికి నూరు శాతం తీసుకొచ్చేవారికి ప్రభుత్వం అవార్డులిచ్చి సత్కరించాలన్నారు. ప్రస్తుత తరుణంలో విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ పాఠశలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను విద్యా సంవత్సరం మొదటి భర్తీ చేస్తే ఉపయోగముంటుందన్నారు. విచ్చల విడిగా ప్రైవేట్ స్కూళ్ళకు అనుమతులిచ్చి ప్రైవేట్ పాఠశాలలను కట్టడి చేసి టీచర్లపై భారం వేయడాన్ని ప్రభుత్వం నియంత్రించాలన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో క్వాలిఫై టీచర్లను భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల నిరసన

యానాం : ఏడవ వేతన సంఘ సిఫార్సుల మేరకు పుదుచ్చేరి ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పరిపాలనా కార్యాలయానికి ఎదుట వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వోద్యోగులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ సంఘాల సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు గేట్ మీటింగ్‌లు ఏర్పాటు చేశారు. దశల వారీగా ఆందోళన చేపట్టారు. వేతన సంఘ సిఫార్సుల అమలులో ప్రభుత్వం ఎందుకు ఇంత జాప్యం చేస్తోందని ప్రశ్నించారు. హెచ్ఆర్ఎలు, పదోన్నతులు, ఖాళీలను భర్తీ చేయాలని భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతీ నెలా ఉచిత మందులు

తాళ్లరేవు : స్థానిక పిహెచ్‌సికి ప్రతీ నెలా 60 వేల రూపాయలు విలువ చేసే మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు రిలయన్స్ సంస్థ ప్రకటించింది. ఆ సంస్థ ప్రతినిధి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రిలయన్స్ సంస్థ ప్రతి నెలా ఉచితంగా మందులు అందజేస్తున్నట్ల ప్రకటించారు.

వైద్యులు సూచించిన ఇండెంట్ ఆధారంగా మందులు పంపిణీ చేస్తామన్నారు.

ఉచితంగా మందులు ఇవ్వాలన్న రిలయన్స్ నిర్ణయంపై ఆస్పత్రి కమిటీ చైర్మన్ లక్ష్మినారాయణరాజు, మండల వైద్యాధికారి శ్రీనివాస్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు గోపాలరావు, హెల్త్ సూపర్‌వైజర్ కాటాడ రమేష్, నాయుడు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం అమలు తీరు ఎక్కడ? లోక్ సత్తా ప్రశ్న

విజయనగరం: నిబంధనలకు విరుద్ధంగా జిల్లా ప్రేవేటు కళాశాలలు నిర్వహిస్తున్నారని, నిబంధ నలకు విరుద్ధంగా వ్యవహరించే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెల్లి బాబ్జీ డిమాండ్ చేశారు. కార్పరేట్ విద్యాసంస్థలు అందించవలసిన విద్య అందించటం లేదని ఆయన ఆరోపించారు. కనీస సదుపాయాలు లేకుండా చాలా యాజమాన్యలు గడిపేసుత్నఅ్నయని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారులుకు ఈ విషయమై తెలిసినా పట్టించుకోవటం లేదని కనీస విద్యాహక్కు చట్టం అమలు చేయాల్సిన యాజమాన్యాలని చూస్తూ కూడా మౌనం వహించటం వెను ఆంతర్యం తెలుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మంచినీరు, ఫైర్‌సేఫ్టీ లేకుండా..ఆటస్థలాలు లేకుండా కూడా ఉన్నాయని ఆయన విమర్శించారు.

## మాలమహానాడు (పివిరావు) వర్గం నగర అధ్యక్షునిగా సాల్మన్‌రాజు



కాకినాడ : మాలమహానాడు పివిరావు వర్గం కాకినాడ నగర అధ్యక్షునిగా స్థానిక రేచర్ల పేటకు చెందిన వేమవరపు యూత్ సాల్మన్ (కేబుల్ బుజ్జి) నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం కాకినాడ ఆర్అండ్ బి అతిధి గృహంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ మాల ఉద్యోగుల సంఘం రాష్ట్రఅద్యక్షులు, జిల్లా ఇన్‌చార్జి నక్కారాజశేఖర్ నియామక ఉత్తర్వులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సంక్షేమానికి గత 10 సంవత్సరాలుగా కేబుల్ బుజ్జి విశేషకృషి చేస్తున్నారన్నారు. మాలల సమస్యలపై నిరంతరం పోరాటంచేసి...స్వర్గీయ పివిరావు ఆశయ బాటలో పయనించాలని సూచించారు.నీలాపు శివాజీని నగర ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఈ కార్యక్రమంలో నక్కా లక్ష్మణ్,నేతల జాన్‌బాబు,కత్తుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం చిన్నచూపుచూస్తోంది



ఎన్నికల్లో కాంగ్రెసుకు ఓట్లేసి పట్టం కడతారని ఏ. ఐ. సి. సి. సభ్యులు ఓలేటి రాయి భాస్కరరావు పేర్కొన్నారు.

తూర్పుగోదావరి : కొత్తపల్లి : మండలం కొత్త పల్లి గ్రామంలో గురువారం ఉదయం విలేఖర్ల సమావేశంలో ఏ. ఐ. సి. సి సభ్యులు ఓలేటి రాయ భాస్కర్ రావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలను అన్ని రకాలుగా చిన్నచూపు చూస్తుందని ఆర్థికంగా అన్ని రంగాల్లో అణగదొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందన్నారు అవినీతి పాలన సాగుతుందన్నారు,కర్ణాటకలో జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా కర్ణాటక ప్రజలు ఓట్లు వేసి ఓడిస్తారని చెప్పారు, ఆంధ్రప్రదేశ్కు జరుగుతున్న అన్యాయాలను అన్ని వర్గాల ప్రజలు చూస్తున్నారని అదేవిధంగ తెలుగు ప్రజలకు జరుగుతున్న అన్యాయానికి 2019

## ఘనంగా నేరేళ్ళమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం కొండదిగువున గల నేరేళ్ళమ్మవారి జాతర మహోత్సవాలలో భాగంలో నేరేళ్ళమ్మ వారి ఆలయ కమిటీ ఆద్వర్యంలో సుమారు 300 ముత్తైదువులతో కుంకుమ పూజ చేసారు. వీరందరికీ జాకెట్టు ముక్కలు, పసుపు, కుంకుమ, గాజులు మరియు పూజా సామగ్రిని ఉత్సవ కమిటీ వారు ఇచ్చారు. తదనంతరం వీరందరికీ పాలు, పులిహోర పంపిణీ చేసారు.

# రానున్న ఎన్నికల్లో దేశం ఓటమి ఖాయం

### బిజెపి ప్రధాన కార్యదర్శి పాకలపాటి మురళీ

విజయనగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి బిజెపిని కేవలం ఎండగెడదామనే ఉద్దేశ్యంతోనే ఎన్‌జిఓ నాయకులు అశోక్‌బాబును కర్నాటక పంపించి అక్కడ కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రయత్నిస్తున్నారని దీనిని బట్టి భవిష్యత్‌లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకునే ఆలోచనలో ఉన్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి సన్యాసి రాజు అన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్టాడారు. ఓటుకు నోటు కేసుతో భయపడుతున్న ముఖ్యమంత్రి తన స్వంత జాగీరుగా పాలన చేస్తూ తన కుటుంబాన్ని ఎదగడానికి మాత్రమే పరిపాలిస్తున్నారని ఆయన దుయ్యబెట్టారు. ఉద్దేశ్యపూర్వకంగానే బిజెపి కార్యకర్తలపై దాడులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారులు జాతీయం చేస్తామని, కేంద్ర ప్రభుత్వ వాహనాలు రాష్ట్రంలో తిరగనీయమని చెప్పడం వారి మానసిక దౌర్బల్యమని అన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఎన్నో నిధులు మంజూరు చేస్తున్నా వాటిని వినియోగించుకోవడం చాతకాని సి,ఎం. కేంద్రాన్ని నిందించటం హాస్యాస్పదమని అన్నారు.

ఆ నిధులతో పనులు చేస్తే బిజెపి రాష్ట్రంలో సుస్థిరస్థానంలో ఉంటుందని భయంతో తన కుటుంబానికి వాటిని వినియోగించుకోవటం ఎలాగో అని ఆలోచిస్తుంటారని అన్నారు. ప్రత్యేక హెూదా , రైల్వే జోన్ కేంద్రంతో మాట్లాడి తీసుకురావటం ఖాయమని ఆయన హామీ ఇచ్చారు.పెద్దింటి జగన్మోహన్‌రావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం కేంద్రం కోటి ఇళ్ళను మంజూరు చేస్తే రాష్ట్రానికి అడిగే నాధుడు లేకపోవటం సిగ్గుచేటని దుయ్యబెట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, శంబర లక్ష్మీ నరసింహ, రేణుకా సంగ్, రమేష్, సంతోష్‌కుమార్, సత్తిరెడ్డి అచ్చిరెడ్డి డి.అశోక్, రామస్వామినాయుడు, గుండుబోయిన కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన గానసుధ



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో సద్గురు సంగీతాలయ విద్యార్థులు ఆలపించిన గానసుధ భక్తులను అలరించింది.

ఆల్ ఇండియా రేడియో ఆర్టిస్ట్ ఎస్.ఉషా కామేశ్వరి సంగీత దర్శకత్వంలో పావన రామా,పాహిరామప్రభో పాటలను కె.ఎస్.వి జగన్నాధ్, ప్రేమసాయి, ప్రణవ్, సుమహర్షిత, వంశీలు ఆలపించగా, రాముడు ఉద్భవించాడు అనే కీర్తనను కె ఎస్ కామేశ్వరి, కౌముదీ పాణిగ్రాహి, ఎం మహతి, దివ్య అద్భుతంగా గానం చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలను ఎన్ సి ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం నాగేశ్వరరావు ప్రదానం చేసారు.

## సమాజ సేవలో శ్రీ అమ్మాభగవాన్ ముందంజ

పిఠాపురం : సమాజసేవలో శ్రీ అమ్మాభగవాన్ ముందంజలో ఉందని శ్రీ అమ్మాభగవాన్ ఇండియా డెవలప్‌మెంట్ మెషిన్ ముఖ్య నేత శ్రీచిన్మయి దాసాజీ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలం విరవాడ గ్రామంలో హైస్కూల్ ఆవరణలో శుక్రవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మానవసేవయే పరమార్థంగా భావించి తమ సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ, సామర్లకోట, పిఠాపురంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సేవలో తమవంతు కృషి చేస్తున్నామన్నారు. పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారు రోగులకు కంటి వైద్య చికిత్సను చేసి, ఆపరేషన్ పడితే ఉచితంగాచేసి, ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం నిర్వాహకులు విజయ, భవ్య మాట్లాడుతూ శ్రీ అమ్మా భగవాన్ ఇండియా డెవలప్‌మెంట్ మిషన్ ద్వారా కాకినాడ, సామర్లకోట, పిఠాపురంలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ రోజు విరవాడ గ్రామంలో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేసామన్నారు. ఈ వైద్య శిబిరానికి సుమారు వెయ్యిమందిరోగులకు వైద్యపరిక్షలకు ఏర్పాట్లు చేసామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వడదెబ్బ తగలకుండా హోమియో మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. రోగులకు భోజన వసతులు కల్పించడమే కాక, ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ శిబిరంలో త్రాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేసామన్నారు. తొలుత శ్రీచిన్మయి దాసాజీ ఆధ్వర్యంలో శ్రీ అమ్మాభగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి హారతి ఇచ్చారు.

భక్తులు గీతాలాపనచేసి భక్తి శ్రద్ధలను కనబరిచారు.

ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం అవుట్‌రీచ్ మేనేజర్ ఎన్.చంటిబాబు, వైద్యులు జి.సునీత, ప్రవీణ్, టి.సునీత, శ్రీ అమ్మాభగవాన్ కార్యకర్తలు శ్రీలక్ష్మి, సత్యన్నారాయణ, గోవిందు, అయ్యప్ప, రమణమూర్తి, వాణి, సుబ్బారావు, సీత, కామాక్షి, మల్లికా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ పర్యవేక్షించారు.

## శ్రీనిధి సేవాసంస్థ చే పెద్దఎత్తున సమాజసేవలు

### - చలివేంద్రం చే దాహార్తి తీరుస్తున్న మహిళలు




కాకినాడ : ఎస్.అచ్యుతాపురంలో గల బుద్ధమార్గ్ వద్ద గల శ్రీనిధి సేవా సంస్థ గత 5 సంవత్సరాలుగా మహిళలంతా పెద్దఎత్తున సమాజసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది. వీరంతా కొద్ది మొత్తాల్లో విరాళలు వేసుకుని తాము అబలలం కాదు సబలలం అంటూ నిరూపిస్తున్నారు.తమ భర్తల తోడ్పాటుతో అందరూ మధ్యతరగతి మహిళలే అయినప్పటికీ తమ ఖర్చులు తగ్గించుకుని ఈ సేవలకు శ్రీకారం చుట్టినట్లు దీని వ్యవస్థాపకురాలుగా వ్యవహరిస్తున్న నూలుకరుణ తెలియజేసారు. వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటుతో పాటు వైద్యశిభిరాలు, కంటి వైద్యశిభిరాలు వంటివి ఏర్పాటు చేసి, వారికి అవసరమైన కళ్ళజోళ్ళ ను సయితం వీరు అందిస్తున్నారు. ఎస్ అచ్యుతాపురం కాకినాడ నగరపాలక సంస్థలో చేరినప్పటికీ అనేక సమస్యలు ఈ ప్రాంతంలో ఉన్నందున, ప్రధానంగా తమ ప్రాంతంలోని మహిళలకు, పేద ప్రజలకు వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలియజేస్తున్నారు. ఇటీవల కరపమండలం నడకుదురు గ్రామంలో గల జనవాళి సంస్థ నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమంలో ఉన్న ఆశ్రమవాసులకు అవసరమైన ఆహారాన్ని ఏర్పాటు చేయడం తో పాటు అక్కడ మౌలికసదుపాయాలకు అవసరమైన వస్తువులను ఇచ్చినట్లు కరుణ పేర్కొన్నారు. జనచైతన్య వద్ద గల ఉప్పర పాకలు కాలిపోయినపుడు అక్కడ గల అన్ని కుటుంబాలకు అవసరమైన వంటసామాన్లు, బట్టలు తమ ఇళ్ళ వద్ద నే సేకరించి వాటిని పంపిణీ చేసామన్నారు.స్థానిక గోకులం వద్ద వీరు ఏర్పాటుచేసిన చలివేంద్రానికి మంచిస్పందన వస్తుందన్నారు. బాటసారులకు మంచినీటితో పాటు వారానికి ఒకటి రెండసార్లు మజ్జిగ ను కూడా వీరు అందజేస్తున్నారు. దీనికి ప్రాంతలో గల ఆటోయూనియన్ సభ్యులు కూడాపూర్తి స్థాయిలో సహకారాన్ని అందజేస్తున్నారని నూలుకరణ తెలియజేసారు. తమలో ఎవరికీ నాయకత్వం లేదని, అందరూ స్వచ్ఛందంగా దీనిలో సభ్యులుగా ఉంటూ తలా కాస్తా విరాళాలుగా వేసుకుని ఈ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలియజేసారు.గోకులం దగ్గర శుక్రవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో చెల్లంగి పార్వతి, మండా శ్యామల తదితరులు పాల్గొన్నారు.